సంపుటం 13 సంచిక 197 రిజిస్టరు నం. 45 స్థాపిత. 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 22 8-19.0 సోమవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు: 7 నయాపైసలు

శీతల ప్రాంతాల వేడిచేసే సాధన

స్టాక్‌హోం, ఆగస్టు 21

సూర్య రశ్మిని ప్రతిబింబించే పెద్ద అద్దాల భూమి చుట్టూ పరిభ్రమించేలాచేసి ప్రపంచంలోని శీతల ప్రాంతాలను వేడిని అందివ్వవచ్చునని యు. ఎస్. సైనికశాస్త్ర నిపుణుడు ప్రొఫెసర్ హెర్మన్ ఓబెర్తు తెలిపారు ఇట్టి అద్దాల విధ్వంసన కార్యక్రమానికి గూడా వాడవచ్చునని అన్నాడు ఈతను. భూమి పరిభ్రమించేంత వేగంగా ఈఅద్దాలుగూడా తిరిగేలా చేసి వానినుండి సూర్యరశ్మి ఒకే స్థలంలోపడేట్టు చేయవచ్చునని సూచించాడు.

అస్సాంకు హిందూమహాసభ ప్రతినిధివర్గం

కొత్తఢిల్లీ, ఆగస్టు 21

అస్సాంలో సుహృద్భావపర్యటనకై 5 గురు సభ్యులు గల హిందూమహాసభ ప్రతినిధివర్గం నేడు వెళ్లనది.

ఈప్రతినిధివర్గంలో శ్రీయుతులు బ్రిజ్ నారాయణ బ్రజేశ్ ఎం పి; నిత్యనారాయణ బెనర్జి హిందూమహాసభ ఉపాధ్యక్షులు. విష్ణు చంద్రిసేట్ ఎం.పి. ప్రధానకార్యదర్శి. భాగీరథ్ మెహతా కోశాధికారి, మనుజ్ సర్వాధికారి తూర్పు మండల కార్యదర్శి కలరు.

ఈ ప్రతినిధివర్గం గౌహతి, లామ్‌డింగ్, జోర్హాట్, దిబ్రూగర్, సిల్చార్ తదితర స్థలాల పర్యటిస్తుంది.

101296

సరిహద్దు వివాద పరిష్కారానికి శాంతి అహింసే శరణ్యం

గ్రామీణనీటిసరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలి

తృతీయ ప్రణాళికలో ఆరోగ్యానికి కేటాయించిన మొత్తం సరిపోదని శ్రీపి.వి.జి. రాజు

హైదరాబాద్, ఆగస్టు 21

తృతీయ ప్రణాళికలో గ్రామీణ నీటి సరఫరాకు అధిక ప్రాధాన్యం యివ్వాలని ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ భారత ప్రజారోగ్య సంస్థ రాష్ట్రశాఖకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. ఆరోగ్య, వైద్య సేవల్ని యితోధికముగా అభివృద్ధిపరచాలని కూడ ఆయనన్నారు.

భారత ప్రజారోగ్య సంఘ అధ్యక్షుడు కల్నల్ బర్కత్ నారాయణ అధ్యక్షత వహిస్తూ వైద్య విద్యార్థులకు పట్టా యిచ్చే ముందు గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపాలన్నారు. జిల్లా వైద్యాధికార్ల స్థాయిని పెంపొందించాలన్నారు. నీటి సరఫరా పథకాల్ని ఆరోగ్య అధికారుల కంట్రోలులో ఉంచకుంటే అంటువ్యాధులు వ్యాపించగలవన్నారు.

మంత్రి తన ప్రసంగంలో ఆంధ్ర ప్రదేశ్ తృతీయ ప్రణాళికకు ఉద్దేశించిన 800 కోట్ల రూపాయలలో రు. 7 కోట్లు ప్రజారోగ్యానికి కేటాయించబడుతున్నవని, అందులో గ్రామీణ ఆరోగ్య పథకాలకు రు. 1 కోటి మాత్రమే లభిస్తుందనీ అన్నారు. పురోగమించిన దేశాలతో పోల్చితే యిది చాల తక్కువ. హైదరాబాద్, సికింద్రాబాదు నగరాలు మినహా రాష్ట్రంలో మరే పట్టణంలోనూ మంచి ఆరోగ్య సౌకర్యాలు, త్రాగడానికి మంచి నీరు లభ్యం కావడం లేదన్నారు. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, గృహనివాస పథకాలు జాతి నిర్మాణానికి దోహదం చేసే అనుపత్రులలో అధిక వ్యయాన్ని తగ్గిస్తాయన్నారు.

అంతకుముందు ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా॥ సి. ఆర్. నాయుడు స్వాగతం చెబుతూ సంఘ కార్యకలాపాల్ని, రాష్ట్రంలో ప్రజారోగ్య కార్యక్రమాన్ని వివరించారు.

ప్రజారోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు డా॥ ప్రహ్లాద్‌రావు నివేదికను చదవగా, డా॥ తిమ్మాజీరావు వందన సమర్పణం చేశారు.

డా॥ రాధాకృష్ణన్, భీంసేన్ పచార్, కుమారి పద్మజానాయుడు, శ్రీ నగేశ్, బెజవాడ గోపాలరెడ్డి, కర్మార్కర్, అమృతకౌర్ ప్రభృతి ప్రముఖులు శుభ సందేశాలు పంపారు.

ప్లానింగ్‌పై విమర్శ

ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న గాంధీ వైద్య కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ కులతత్వం, సంకుచితత్వాలకు లోనయి ప్రణాళికను తయారుచేస్తూ ప్రాధాన్యతల్ని నిర్దేశించడం జరుగుతున్నదని పరిపాలకులనే విమర్శించారు ఇట్టి సంకుచితభావాల్ని విడిచి దేశ సంక్షేమాన్నే దృష్టిలో ఉంచుకోవాలని ఆయన పాలకుల్ని, రాజకీయ నాయకుల్ని కోరారు.

కేంద్ర వైద్య సర్వీసుల్ని నెలకొల్పడానికి భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినదని ఆయన వెల్లడించారు. కేంద్ర ఆరోగ్య కౌన్సిల్ ఒకటి రెండు మాసాలలో సమావేశమై యీ విషయమై అన్ని రాష్ట్రాల అభిప్రాయాల్ని పరిశీలిస్తుందన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎం. వై. అన్సారీ కళాశాల కార్యకలాపాల్ని వివరిస్తూ త్వరలో కళాశాల హాస్టల్‌కు శాశ్వత భవనం ఏర్పడుతుందన్నారు.

విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ పి. రాజారాం నివేదికను చదివారు.

పార్టీరహిత ప్రజాస్వామ్య స్థాపనకు ఇదేమంచితరుణం

పోటీలులేకుంటే పార్టీల అవసరమే ఉండదని శ్రీ జయప్రకాశ్ అభిప్రాయం

హైదరాబాదు, ఆగస్టు 21

విస్తృతమైన జాతీయ పునర్ నిర్మాణ కార్యక్రమాల చేపట్టిన ఈ తరుణమే మన దేశంలో పార్టీ రహిత ప్రజాస్వామ్య స్థాపనకు అనువైన కాలమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ వ్యాఖ్యానించారు.

నిన్న ప్రారంభమైన పార్టీ రహిత ప్రజాస్వామ్య సభల సందర్భంగా వేయబడిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నారాయణ్ పైఅభిప్రాయాన్ని వెల్లడించారు

పెద్దపెట్టున జాతీయ నిర్మాణ కార్యక్రమాల చేపట్టాంగదా? పార్టీ రహిత ప్రజాస్వామ్య స్థాపనకు ఇది అనువగు సమయమే నా? అని ప్రశ్నించగా "అవును" అని అన్నారు. ఇట్టి భారీ కార్యక్రమాల నిర్వహణకై ప్రజల ఐక్య కృషి అవసరమని పార్టీ పద్ధతివల్ల వారి శక్తుల పూర్తిగా వినియోగించుకొనడం సాధ్యంకావడం లేదని వివరించారు శ్రీ నారాయణ్.

"మన దేశంలో సమర్థులైనవారు చాలా కొద్దిమంది ఉన్నారు. కాని వారు విభజింపబడి ఉన్నారు. విరంతా సమైక్యంగా పని చేయుటకు ఏదైనా ఒక పద్ధతి అవసరం. సమైక్య కృషి అవసరమైన యీ తరుణంలో పార్టీలు ప్రజల విభజిస్తున్నాయి. కీలక ముఖ్యమైన ఎన్నికలకు ముందు వివిధ రాజకీయ పక్షాలు విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలను అనుసరించి ఒక ఏకీకృత కార్యక్రమాన్ని రూపొందించడంఏమంత కష్టమైన పని కాదు" అనిఅన్నారు సర్వోదయ నాయకుడు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నారాయణ్ ఇలా తెలిపారు: "పార్టీరహితప్రజాస్వామ్యానికిఅనుకూలముగాప్రజాభిప్రాయాన్ని సృష్టించాలి. వివిధ రాజకీయ పక్షాల నాయకుల నన్నిహితపరచాలి. ఇది అంత సాధ్యమైన పని కాదనుకోండి రానున్న ఎన్నికల దృష్ట్యా యీ నాయకులు పార్టీల విభేదాల ఇంకా పెంచడానికి ప్రయత్నింపవచ్చు. పార్టీల నిషేధించాలని నా అభిమతం కాదు పార్టీ విధానానికి ప్రత్యామ్నాయంగా ఒక విధానం ఏర్పరచాలని నా విశ్వాసం. పార్టీల అవస్యకతలేని పరిస్థితిని సృష్టించాలి, క్రింది నుండి పార్టీరహిత ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించుకొంటూ రావాలి. ఈ సంధికాలంలో పైస్థాయిలో ఇప్పటి వ్యవస్థే కొనసాగగలదు. శాసనసభలందు పార్టీ విహిప్‌లు ఇవ్వబడరాదు. అవిధంగా అన్ని అంశాలపై ఎక్కువ అంగీకారాన్ని రాబట్టడము సాధ్యం కాగలదు. సభానాయకుని తన మంత్రిమండలిని అన్ని పార్టీలనుండి ఎన్నుకొనే అవకాశము యివ్వాలి. మంత్రిమండలి వచ్చే ఐదు సంవత్సరాల శాసన కార్యక్రమాన్ని నిర్ణయించాలి".

"పెక్కుపార్టీలున్న పాశ్చాత్యదేశాలలో పార్టీవిధానం సమర్థవంతంగా పనిచేయగలుగడంలేదు. ఫ్రాన్సుపరిస్థితి ఇలానే ఉన్నది. అక్కడ అధ్యక్షునికి ప్రత్యేక అధికారాలు ఇవ్వాల్సి వచ్చినది".

జయప్రకాశ్ నారాయణ నేటి సమావేశములో ప్రసంగిస్తూ ప్రస్తుత సాంఘిక వ్యవస్థ మార్చబడనిది పార్టీ రహితవిధానం పనిచేయజాలదన్నారు. గాంధీజీ ఆశించిన రీతిగా సాంఘిక వ్యవస్థను రూపొందించాలని శాసన సభకు యుగోస్లావియాలో అభ్యర్థుల ఎన్నుకునేపద్ధతి కొనుక్కన్నదని తెలిపారు ఒక్కడ నియోజకవర్గం పెక్కు యూనిట్లలో విభజింపబడి ప్రతిది ఒక్కొక్క డెలిగేట్‌ను ఎన్నుకుంటుంది. డెలిగేట్లు శాసనసభకు అభ్యర్థుల ఎన్నుకుంటారు. డెలిగేట్ల సమావేశంలో 40 శాతం ఓట్లు సంపాదించుకోగలిగిన అభ్యర్థులకే ఎన్నికలలో పోటీచేసే అవకాశం ఇవ్వబడుతుంది. ప్రభుత్వాన్ని ప్రజలకు సన్నిహితం చేసేందుకు అధికారాన్ని వికేంద్రీకరించాలి. సమర్థత తగ్గకుండానే పోస్టు టెలిగ్రాఫ్ రైల్వేలు సైన్యాన్ని వికేంద్రీకరింప వచ్చును. గ్రామపంచాయతీల ఎన్నికలకు పోటీలు ఉండరాదు. అన్ని ఎన్నికలలాట్లద్వారా జరుపాలి. ఇదేమి అప్రజాస్వామికం కాదు పోటీలు లేకుంటే పార్టీల అవసరమే ఉండదు

యుద్ధంఏసమస్యనుపరిష్కరింపజాలదని శ్రీజయప్రకాశ్ ఉద్ఘాటన

"ఈ ప్రమాదాన్ని ఎదుర్కోడానికి ప్రతిఒక్కరు టుంబంసిద్ధంకావాలి"

హైదరాబాదు, ఆగస్టు 21

భారతదేశం చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి శాంతి అహింసా మార్గమే శరణ్యమని నేటి రాత్రి ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ సూచించారు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై సంప్రదింపులు జరుపుటకు ఢిల్లీకి చైనా అధికారులు రావడాన్ని ప్రస్తావిస్తూ ఈ వివాదం చాలా క్లిష్టమైనదని, ప్రతి భారతీయుడు శాంతియుత సంప్రదింపులద్వారా దీనిపరిష్కారాన్ని కోరుతున్నాడని అన్నారు. చైనా బర్మా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరించబడినప్పటికి ఇండియా చైనా వివాదం క్లిష్టరూపం దాల్చడంతో ఆగ్నేయ ఆసియాలోని చిన్న రాజ్యాలు భయసంకేతాలు పొందుతున్నాయని ఆసియా ఖండంలో పెద్దదయిన భారతదేశం స్థితే ఈ విధంగా ఉన్న చైనా తమ పట్ల ఏ విధంగా ప్రవర్తించగలదో అని అవి అనుమానిస్తున్నాయని జయప్రకాశ్ ఒకబర్మా నాయకుడు తనతో తెలిపిన విషయాన్ని వెల్లడించారు. ఇతడు ఆ బర్మానాయకుని పేరు వీరుతెలుపలేదు. ఈసరిహద్దు వివాద ప్రభావం పెక్కు దేశాలపై పడగలదన్నారు.

శాంతియుత సంప్రదింపులద్వారా యీ వివాద పరిష్కారమే సంతోషింపదగినది కాని అట్టి ఆశలు తక్కువగా కాన్పిస్తున్నాయి. ఇక మనం ఏం చేయాలి? అనే సమస్యపై ప్రతి పౌరుడు ఆలోచించాల్సిఉన్నది అని అన్నారు శ్రీ నారాయణ్.

యుద్ధం ఏ సమస్యనూ పరిష్కరించలేదు. నేటి ప్రపంచం యుద్ధమును అనుమతించే స్థితిలో లేదు. యుద్ధంవల్ల మరో యుద్ధం ఉత్పన్నం కాగలదేకాని, అంతట ఆ వ్యవహారం ముగిసిపోదు. అదీకాక ఒక కమ్యూనిస్టుదేశం ఓటమి పొందడాన్ని ఏ విధముగా రష్యా అంగీకరించదో, ఆసియాలో ప్రజాస్వామ్యదేశపు ఓటమిని యునైటెడ్ స్టేట్సు సహించదు. విదేశాతి సూచించినటుల శాంతి అహింసే ఈ సమస్యకు పరిష్కార మార్గం. ఈమార్గాన్ని అనుసరించడంలో మనంబాగా సుశిక్షితులమైతే ప్రపంచంలోని ఎట్టి బలవత్తరమైన దేశాన్నైనా ఎదుర్కొనగలం. చైనాకాదు ప్రపంచంలోని ఏశక్తి ఇండియాను ఓడింపజాలదు" అని వివరించారు జయప్రకాశ్ నారాయణ.

చైనా వివాదంవల్ల దేశంమేల్కొన్నదని, నేటి కాలంలో సైన్యం ఒక్కటే దేశరక్షణకు గ్యారంటీ కాదని ఈమరాక్రమణ శాంతిఅహింసలద్వారా ఎదుర్కొనడానికి దేశములోని ప్రతి ఒక్క గృహం సిద్ధంకావాలనిఉద్బోధించారు వీరు.

అంధులకు పుస్తకాల చదివిపెట్టే యంత్రం

మాస్కో, ఆగస్టు 21

అంధులకై అన్వయిన పుస్తకాల చదివిపెట్టే యంత్రాన్ని సోవియట్ ఇంజనీర్లు తయారు చేశారు. అక్షరాల స్వరూపాలధ్వనుల్లోకి మార్చే యీ యంత్రం అంధులకు అధిక ఉపయోగకారిగా ఉండగలదు.

చిన్న మోటార్‌తో పనిచేసే ఆప్టికల్ సిస్టమ్ పుస్తకంలోని వంక్షుల గ్రహించి, ఆ విధముగా పడే వంక్షుల నీడల మాటలుగా మార్చుతుంది

భిన్నవాదులచే సంతకాల ఉద్యమం

తమకు ఎంతబలమున్నదో తేల్చుకొని శ్రీ కామరాజ్ ముందు ప్రదర్శిసారట

హైదరాబాద్, ఆగస్టు 21

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో భిన్నవాదులు ఏర్పాటు చేసిన "ఐక్యఫ్రంట్" కు ఎంతబలము ఉన్నదో తెలుసుకొనడానికి సంతకాల ఉద్యమంచురుగాకొనసాగించబడుతున్నట్లు ఎ. ఎస్. ఎస్. విలేఖరి వ్రాస్తున్నాడు. (ఇట్టి సంతకాల ఉద్యమాలకు ప్రధానిసెహ్రూ, అధిష్ఠానవర్గం మొదటినుండీ వ్యతిరేకమనే విషయం యీసందర్భములో గమనించదగినది.)

ఐక్య ఫ్రంట్ నియమించిన 12 గురు సభ్యులు సమావేశమై శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీపి వి జి రాజు, శ్రీ వి.నర్సింగరావు, వి. బసవరాజులతో నల్గురుసభ్యులుగల "ఉన్నతాధికార సంఘాన్ని" నియమించినదట. ఈసంఘం రాజీకుదిర్చే ఆశయముతో రేపు నగరానికి రానున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీకామరాజ్ నాడారును కలుసుకొంటుందట తమ వైఖరి ఎలా ఉండాలో వారు యీలోగా మంతనాలు జరిపి నిర్ణయించుకొంటారట.

ప్రదేశ్ ఎన్నికల కమిటీ వ్యవహారాలు భిన్నవాదుల వైఖరిదృష్ట్యా క్లిష్టమైనందున శ్రీకామరాజ్ నాడార్ చాలా చిక్కు సమస్యల్ని ఎదుర్కోవలసి ఉంటుంది.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలోని ఎన్నికైన సభ్యులు 802 గురిలో తమకు 160 మంది బలం ఉందని ఐక్యఫ్రంట్, చెబుతున్నట్లు ఎ. ఎస్. ఎస్. విలేఖరి వ్రాస్తున్నాడు. ఈఫ్రంట్ తనను బలపరిచే వారందరినీ సంతకాలు సేకరించి తన బలాన్ని శ్రీకామరాజ్ ముందు ప్రదర్శిస్తుందట

ఈలోగా రాష్ట్రము నలుమూలల నుండి పి.సి.సి. డెలిగేట్లు, యితర కాంగ్రెసు నాయకులు నగరానికి వస్తున్నారు ఉభయవర్గాలు తమ తమ బలాల్ని కూడ గట్టుకొంటున్నవి. ఇప్పుడేవర్గం బలమైనదో చెప్పడం కష్టమని ఎ.ఎస్ ఎస్. విలేఖరి వ్రాస్తున్నాడు.

రెండు రాష్ట్రాలలో మెజార్టీ వస్తుందట!

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీకె.ఎం.మున్షీ పగటికలలు

అహ్మదాబాద్, ఆగస్టు 21

ఏదో అసాధారణ సంఘటన జరిగిన పరిస్థితులు తారుమారు కాకుంటే బీహార్, పంజాబ్‌లలో వచ్చే ఎన్నికలలో స్వతంత్రపార్టీకి మెజార్టీ వస్తుందని శ్రీ కె ఎం. మున్షీ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

మరో రెండు రాష్ట్రాలలో పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయన్నారు అయితే ఆరాష్ట్రాల పేర్లు చెప్ప నిరాకరించారు. పార్టీ సంస్థాగత బలంపైనే తానిలా చెబుతున్నానని, దేశంలో కాంగ్రెసు పాలనపట్ల అసంతృప్తి పెరిగిపోయిందనీ ఆయనన్నారు.

వచ్చే ఎన్నికలలో యితర పార్టీలతో పొత్తుపెట్టుకోవచ్చునన్నారు. ప్రజాసోషలిస్టుపార్టీ నిర్జీవంగా ఉందన్నారు. కమ్యూనిస్టులతో పొత్తుప్రస్తావనే లేదన్నారు.

పంజాబీలో అకాలీలతో పొత్తు సాధ్యమన్నారు

రాజస్థాన్ మూడవ ప్రణాళిక

జైపూర్, ఆగస్టు 21

రాజస్థాన్ మూడవ ప్రణాళిక రాష్ట్రాలిక అంచనా రు 214 కోట్ల 81 లక్షలకు సిద్ధం చేయబడినది. దీనిలో రు 45 కోట్ల ఖర్చుతో కూడుకున్న రాజస్థాన్ కాలువ చేర్చబడలేదు. విద్యుచ్ఛక్తి విభాగానికి రు. 45 కోట్లు. విద్యలకు రు. 30 కోట్లు. నీటి పారుదలకు రు 24 కోట్లు. వ్యవసాయానికి రు. 30 కోట్లు, పరిశ్రమలకు రు. 12 కోట్లు, రోడ్ల నిర్మాణానికి రు.18 కోట్లు ఈ ముసాయిదాలో ప్రత్యేకంచదగినవి.

సోవియట్ అంతరిక్ష నౌకలో కుక్కలు, ఎలుకలు

సజీవంగా భూమిమీదికి రప్పించబడినవైనం: మానవుని అంతరిక్షయానానికి అదిదారితీస్తుందని "టాస్" వార్తాసంస్థ ప్రకటన

మాస్కో, ఆగస్టు 21

స్టెరెల్కా, బెల్కా అనేరెండు కుక్కలు. మరికొన్ని ఇతరజంతువులతో సోవియట్ ప్రయోగించిన అంతరిక్షనౌకను జయప్రదంగా తిరిగి భూమికి దింపారు. ఆ జంతువులన్నీ క్షేమంగా ఉన్నవి.

వాలుగున్నర టన్నుల బరువుగల ఆ అంతరిక్షనౌక, జంతువులు కూర్చున్న కొనను అనుకొన్న ప్రదేశానికి దిగిన తరువాత వేరుచేశారు.

ఆ అంతరిక్ష నౌక 220 మైళ్ళ దూరం అంతరిక్షంలోకి వెళ్ళివచ్చింది అది 18 సార్లు భూమి పైకి తిరిగింది అవి తిరిగి క్షేమంగా భూమిపైకి రావడము వలన మానవుల్ని అంతరిక్షంలోకి పంపడానికి అవకాశం ఏర్పడినట్లు "టాస్" ప్రకటించింది

ఆ నౌకలోని అన్ని యంత్రపరికరాలు సక్రమంగా పనిచేసినవనీ అనుకొన్న విధంగానే పరిభ్రమించినవనీ "టాస్" పేర్కొన్నది.

జంతువులకు ఆ "యాత్ర" లో సహజ జీవన పరిస్థితుల్ని కల్పించే పరికరాలు అందు అమర్చబడినవి.

కుక్కలతోబాటు అనేక ఎలుకలు, సుంకెలుకలు చాల ఉన్నవి. యీకాకులు, మొక్కలు, కుక్కగొడుగులు విత్తనాలుకూడ వాటితోబాటు అంతరిక్షంలోనికి ప్రయాణం చేశాయి.

జీవరాసులపై కాస్మిక్ రేడియేషన్ ప్రభావాన్ని పరిశీలించే నిమిత్తం అని అంతరిక్షానికి పంపబడినవి

ప్రపంచంలో సజీవంగా జంతువుల్ని యింత పెద్దఎత్తున అంతరిక్ష నౌకమంచి తిరిగి భూమికి రప్పించడం యిదే ప్రథమం.

విదేశాల సైనిక సహాయ కోరగలం

లుముంబా ప్రకటన

లియోపోల్డువిల్లి, ఆగస్టు 21: ఆఫ్రికాదేశాలేగాక మరికొన్ని యితర దేశాల సైనిక సహాయాన్ని కూడ-నమితి చర్య తనకు ఆశాభంగం కలిగిస్తే - కోరగలనని కాంగో ప్రధాని లుముంబా ప్రకటించారు.

కెనడా దళాలు వెంటనే ఉపసంహరించ బడాలి

రష్యా మంత్రి అభ్యర్థన

మాస్కో, ఆగస్టు 21: సోవియటు ఉపవిదేశాంగమంత్రి కుజ్నెట్సోవ్ నిన్న న్యూయార్క్‌లో దాగ్ హామర్షెల్డును కలసి కాంగోనుండి కెనడా దళాల్ని వెంటనే ఉపసంహరింపజేయాలని కోరినట్లు "టాస్" ప్రకటించినది దురాక్రమణదార్ల-చర్యల్ని అరికట్టాలని మాస్కోరేడియో పేర్కొన్నది.

మూడవ ప్రణాళికలో ఆహార స్వయం సమృద్ధత

ఢిల్లీలో త్వరలో రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశం

కొత్త ఢిల్లీ, ఆగస్టు 21

మూడవ ప్రణాళికాంతానికల్లా ఆహారంలో జాతీయ స్వయం సమృద్ధిని సాధించేందుకుగల అవకాశాల అన్వేషించడానికి ఈ నెల 26, 27 తేదీలలో రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు ఇక్కడ సమావేశం కానున్నారు.

ముసాయిదా 3వ ప్రణాళికలో ప్రతిపాదింపబడిన రు. 625 కోట్లు వ్యవసాయ అవసరాలకు సరిపోతాయో లేదో ఈ మంత్రులు పరిశీలిస్తారు. వీరు వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేక ప్రతిపాదనలమీద తగు నిర్ణయాలు తీసుకుంటారు. ఉత్తర ప్రదేశ్‌తో జమునానది వెంటను మధ్య ప్రదేశ్‌లో చంబల్, రాజస్థాన్‌లో మాహివ్రాంక్, మెస్సా గుజరాత్ మహారాష్ట్రమందు నబర్‌మతి ప్రాంతములందుగల సేద్యయోగ్యమైన బంజరు భూముల సాగులోనికి తెచ్చే ప్రతిపాదనపై వ్యవసాయ మంత్రులు నిర్ణయాన్ని తీసుకోగలరు. ఈ భూముల సాగుబాటులోనికి తేవాలని ఆహార వ్యవసాయ మంత్రాంగం అధిక ఆసక్తిని చూపుతున్నది. దొంగలకు ఆట పట్టువులుగా ఉన్న ఈ స్థలాల అభివృద్ధిపరచాలని ఆహారశాఖ్యతులు ప్రధాని నెహ్రూ హోం మంత్రి గూడా ఈ మంత్రాంగం దృష్టికి తెచ్చారు. మిశ్రమ జాతి మొక్కజొన్న ఉత్పత్తికి కార్పొరేషన్ ఏర్పాటు, దేశంలోని వ్యవసాయాన్ని తగు మేరకు యాంత్రికం చేయడానికి మేలిరకం వ్యవసాయ యంత్ర సామగ్రి సరఫరాకు జిల్లా ప్రాతిపదికపై వ్యవసాయాన్ని విస్తృతపరచడానికి తగు ప్రతిపాదనలు పరిశీలింపబడుతవి. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ దీనికి ప్రారంభోత్సవం చేస్తారు, వ్యవసాయ మంత్రి పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ఆహ్వాన ప్రసంగాన్ని ఇస్తారు

మంత్రులందరికంటే ఉద్యోగుల బాధ్యత ఎక్కువ

శ్రీ ఎస్. కె. పాటిల్ వివరణ

కోయంబత్తూర్, ఆగస్టు 21

వ్యవసాయాభివృద్ధి విషయంలో అందరు మంత్రుల కంటె వ్యవసాయ శాఖ ఉద్యోగుల బాధ్యత ఎక్కువని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమావేశంలో అన్నారు.

"మీరు మంత్రుల కండ్లు, చెవులు గనుక మిమ్మల్ని సంతోషపెట్టడానికని యీ మాటలు చెప్పడంలేదు. మీనుండి వచ్చిన సమాచారం పైనే కదా మంత్రులు పని చేస్తారు. అందు వలన మీ బాధ్యతగొప్పది" అన్నారు.

సభ అధ్యక్షునిగా బక్షీ గులామ్ మహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

రాష్ట్రపతి వివిధ శాఖల నుండి వచ్చిన 29 నామినేషన్ పత్రాలన్నింటిలో అధ్యక్ష స్థానానికి బక్షీగులామ్ మహమద్ పేరే ప్రతిపాదించబడినదని ఈ మహాసభ ప్రధాన కార్యదర్శి పత్రికా ప్రతినిధులకు తెలిపారు. సెప్టెంబర్ ఆఖరు వారంలో బారాముల్లాలో జాతీయ మహాసభ వార్షిక సమావేశం జరుగుతుంది.

జమ్మూ-కాశ్మీర్ జాతీయ మహాసభ

అధ్యక్షస్థానానికి బక్షీ ఏకగ్రీవ ఎన్నిక

శ్రీనగర్, ఆగస్టు 21

జమ్మూ-కాశ్మీర్ జాతీయ మహా

4% ఆంధ్ర ప్రదేశ్

రాష్ట్ర అభివృద్ధి రుణం, 1969

జారీ చేయుధర నూటికి రు. 99.75

1960 ఆగస్టు 29 ప్రారంభం

రుణం మొత్తం దాదాపు రు. 9 కోట్లు రాగానే నోటీసు లేకుండా ఆపుచేయబడుతుంది. ఏ పరిస్థితుల్లోనూ, 1960 సెప్టెంబరు 8 వ తేదీ పనిసమయం తరువాత రుణం స్వీకరించబడదు. బొంబాయి, కలకత్తా, కొత్తఢిల్లీ, మద్రాసు, బెంగుళూరుల లోని రిజర్వు బ్యాంకు కార్యాలయాలలోనూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలోనూ, ఆంధ్ర ప్రదేశ్‌లో హైదరాబాదు స్టేట్ బ్యాంక్ శాఖలు, ట్రెజరీ పే-ఆఫీసులలోనూ,- (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖగానీ, హైదరాబాదు స్టేట్ బ్యాంక్ శాఖ లేక ట్రెజరీ పే-ఆఫీసుగానీ లేని చోట) ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోనూ దరఖాస్తులు స్వీకరించబడును.

పైన పేర్కొన్న కార్యాలయాలు లేక బ్యాంకు శాఖలలో గానీ, లేక రాష్ట్రంలోని ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోనూ పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

వాడవాడలా స్వాతంత్ర్యోత్సవ వేడుకలు

పాతమల్లేపల్లి

పదమూడవ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున నవయువక రాష్ట్ర పాఠశాల అధ్యక్షులగు శ్రీ జి. మహేశ్వర్ జాతీయ పతాక ఎగురవేసిరి. విద్యార్థి శ్రీ వి. వెంటయ్య తదితరులు ఉపన్యసించారు. బాలురకు మిఠాయి పంచిపెట్టిరి. సాయంత్రము వాలుగు గంటలకు బాలుర ఆటలపోటీలు జి. మహమూద్, శామ్‌రావు, భగవాన్‌దాస్, సత్యనారాయణ, లక్ష్మయ్య, జెగన్నాథరావుగారల ఆధ్వర్యాన జరిగాయి. పోటీలో గెలుపొందిన వారికి జి. మహేశ్వర్ బహుమతులు పంచిరి.

కోడంగల్

శ్రీ కె. బసప్ప (బన్వంత్) అధ్యక్షతన స్వాతంత్ర్య మహోత్సవము అతి ఉత్సాహముతో జరుపబడెను. స్వాతంత్ర్య దినాగమనమును గురించి వక్తలు వివరించెను. అది విన్నంతనే స్వాతంత్ర్య ప్రియులగు విద్యార్థులు ఉపాధ్యాయులు గుమిగూడిరి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వములో విద్యార్థులు స్వాతంత్ర్య గానాలాపములతో ప్రభాత ఫేరీయందు నిమగ్నులయిరి. తదనంతరము గాంధ్రెస్ కార్యాలయమున పతాక ఆరోహణమునందు పాల్గొనిరి. పాఠశాల భవనమునందు జండా వందనము గావింపబడెను. ప్రధానపాఠ్యాయుల సమగ్ర సంక్షిప్త ఉపన్యాసానంతరము బాలురకు పాలుపంచ బడినవి. స్థానిక కార్యాలయము అందు జరుపబడు పతాకారోహణ సమావేశములందు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనిరి. హైస్కూలునందు కవితా గోష్ఠి నభ్యుటుగావింపబడి యుండెను. ఆ కార్యక్రమము విజయవంతముగా సంతోషకరముగా జరుపబడెను.

గోదూరు

శ్రీశైలగరం తాలూకా మెట్టపల్లి కార్యాలయాలలోని మా గోదూరు గ్రామ మందు స్వాతంత్ర్య దినోత్సవము శ్రీ వి. యల్. రామస్వామి నాయుడు (ఉపాధ్యాయులు) ప్రోత్సాహమున గ్రామప్రముఖుల విశాలరూపక ధవళ సహాయమున దిగువచూపిన ప్రకారము ఉత్సాహముగా జరుపుకొనినారము. ప్రభాత ఫేరి పతాకవందనము, విద్యార్థుల ఆటలపోటీలు, అధ్యక్షోపన్యాసము. ఆటలపోటీలో గెలిచిన విద్యార్థి బాలబాలికలకు పారితోషిక ప్రదానము, తేనీటిందు.

కామవరపుకోట

15-8-60 తేదీని భారతస్వాతంత్ర్య దినోత్సవము అతివైభవముగా జరుపబడినది. ఉదయం 8 గంటలకు జాతీయ పతాకము పంచాయతీ సమితి ఆఫీసు వద్ద బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ టి. ఏ. హెచ్. రాధాకృష్ణచే ఎగురవేయబడెను. పలువురుప్రముఖులు హాజరై 8. పిల్లలకు మిఠాయిపంచి పెట్టబడెను. సాయంకాలము ఈసందర్భములో ఏర్పాటుచేయబడిన సభకు సమితి అధ్యక్షులు శ్రీరాజా రాఘవరాజు మజ్జిరాజు అధ్యక్షతవహించిరి. పలువురు పెద్దలు ఈసందర్భములో ఉపన్యసించిరి. విదేవ బుర్రకథ ఏర్పాటు చేయబడినది.

మంగళగిరి

15-8-60 మంగళగిరి మండల కాంగ్రెసు ఆధ్వర్యమున "భారత స్వాతంత్ర్య వార్షికోత్సవం" అతివైభవంగాను, ఉదయం 7 గంటలకు "బాపూజీ" నెహ్రూల వైరాగ్య నాయకుల ఫోటోలు ప్రభయందు అలంకరించి త్రివర్ణ పతాకములతోను, బ్యాండు మేళములతోను వందలాది, పురప్రముఖులతో పూరేగింపు జరిపిరి. సంఘకార్యాలయంవద్ద జాతీయపతాకమును గుంటూరు తాలూకా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీగోలి వీరాంజనేయులు ప్రతిష్ఠించిరి. గాంధీ చౌకవద్ద వందలాది జనుల సమక్షమున మండలి కాంగ్రెసు సంఘము ప్రధానకార్యదర్శి శ్రీజక్కా వెంకట రత్నం త్రివర్ణపతాకమును ఎగురవేసిరి. పురమందు అన్ని సెంటర్స్‌యందు పూరేగింపుతో వెళ్ళి శ్రీయుతులు వి యన్ స్వామి, కారుమంచి వెంకట సుబ్బయ్య చౌదరి, ప్రగడ ఆదినారాయణ, మునగాల మంగయ్య, తాయి విశ్వనాథం. బుర్రె గోపాలంగార్లు పతాకావిష్కరణములు చేసియుండిరి. తదనంతరం పిల్లలకు మిఠాయిపంచి పెట్టిరి.

మడికొండ

15-8-60 న దంపుడు బియ్యపు పారిశ్రామిక సహకార సంఘము వారు, స్థానిక మిడిల్ స్కూల్, పంచాయతీవారు, పోలీసుశాఖవారు కలసి ప్రభాతఫేరి జరిపిన తరువాత పురప్రముఖులు బాలబాలికలు సుమారు ఒక వెయ్యిమంది బ్రహ్మాండమైన ఊరేగింపు బయలుదేరి గ్రామ వీధులలో తిరుగుచు వివిధ వాడలలో జండావందనము జరిపారు. సంఘము యొక్క ఆవరణములో సమావేశమైనారు. అచ్చట శ్రీ పూర్ణచందర్‌రావు జాతీయ పతాకము ఎగురవేయగా యాదవ కిషన్‌రావు బృందము జాతీయ గీతాలాపన చేసిరి.

ఏలేశ్వరం

తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరంలో ఆగస్టు 15వ తేదీన 13వభారత స్వాతంత్ర్య వార్షిక మహోత్సవం వైభవోపేతంగా జరుపబడినది.

ఈ సందర్భంగా నాటి ఉదయం పంచాయతీ బోర్డు ఆఫీసు ఆవరణలో ప్రెసిడెంట్ శ్రీ సామంతుల దొరయ్య జాతీయ జండా ప్రతిష్ఠాపన చేశారు తరువాత లోకమాన్య తిలక్, మహాత్మాగాంధీ, నేతాజీ బోస్ మొదలైన భారత స్వాతంత్ర్య సమర వీరనేతల చిత్రపటాలను రకరకాల పుష్పమాలలతో అలంకరించి గ్రామంలోని వివిధ విద్యాలయాల విద్యార్థులు జయజయ నినాదాలు చేస్తూండగా మేళతాళాలతో బ్రహ్మాండమైన ఊరేగింపు బయలు దేరింది. ఈ సందర్భంలో గ్రామంలోని అనేక విద్యాసంస్థలు, ప్రభుత్వ-ప్రయివేటు సంస్థలవద్ద పురప్రముఖులచేత జాతీయ జెండా ప్రతిష్ఠాపనలు జరుపబడ్డాయి.

ఊరేగింపు అనంతరం ఏలేశ్వరం పంచాయత్ ప్రెసిడెంట్ శ్రీ సామంతుల దొరయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. విశ్వశాంతిదూత మహాత్మాగాంధీజీ నాయకత్వాన మనం పొందిన స్వరాజ్యాన్ని, భారత ప్రజాహృదయ సామ్రాజ్య చక్రవర్తి పండిట్ నెహ్రూజీ నాయకత్వాన పంచవర్ష ప్రణాళికలను సక్రమంగా అమలు జరుపుకొనడంద్వారా సురాజ్యంగా చేసుకోవాలని అందుకుగాను కుల, మత, భాషా, ప్రాంతీయ దురభిమానాలకు అతీతమైన ఏకత్వంతో దేశసౌభాగ్యానికి కృషిచేస్తానని ఈ పవిత్ర దినాన ప్రతి భారతీయుడు ప్రతిజ్ఞ చేయాలని ప్రబోధిస్తూ శ్రీ ఏచూరి సూర్యనారాయణమూర్తి, శ్రీ వనమా వెంకట నారాయణ, శ్రీ చందక అప్పారావు, డాక్టర్ శ్రీ కోకా కేశవరావు, శ్రీ రెందులూరి సూర్యనారాయణ, హెచ్. ఆర్. హిశార్థి ప్రసంగించారు.

మంగపేట

సుల్తానాబాద్ తాలూకా మంగపేటలో తేది 15-8-60 ఉదయం విద్యార్థులు, ప్రముఖులు, ప్రజలతో గ్రామములో బ్రహ్మాండమైన ప్రభాత ఫేరి తీయనైనది. తరువాత పాఠశాల ఆవరణలో తదాబాలగోపాలముతో పతాకారోహణ జరిగినది. పంచాయతీ కార్యాలయములో పతాకారోహణ జరిగినది విదవ గ్రామసామీప్యములో నున్న కందకాన్ని, పాఠశాల కమిటీ పంచాయతీ కమిటీ, కాంగ్రెస్ కార్యకర్త ఎన్. రామన్నగారలు శ్రమదానముచేసి పూడ్చినారు. మధ్యాహ్నము ఆటల పోటీలు ప్రారంభింపబడినవి. తర్వాత బహుమతులు ఇవ్వబడి, నాటక కళాసమితి పతాన పాఠశాల విద్యార్థులచే "గొడ్డకాడ" అను నాటిక నృత్యములు ప్రదర్శింపబడికూనారం, మంగపేట ప్రముఖులచే పొగడ్తల నందినది. పిమ్మట సభాధ్యక్షులు శ్రీ ఆర్. నరహరిశర్మ (పాఠశాల ప్రధానోపాధ్యాయులు) శ్రీజి. జగన్నాథం కృతజ్ఞతాభివందనములతో నాటి సమావేశము ముగించబడినది.

గ్రామ సేవకులకు ప్రమోషన్ సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

గ్రామ సేవకులకు ఒక పరిమితి మేరకు విస్తరణశాఖ ఆఫీసర్లుగా (వ్యవసాయం, సహకారం, పంచాయతీ, సాంఘికవిద్య, విద్య మొదలైనవి) ప్రమోటు చేయడానికి అనుమతించేందుకు రిక్రూటుమెంటు నిబంధనలను సవరించే విషయం పరిశీలించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.

సిమ్లాలో 1955లో జరిగిన సమాజ వికాస వ్యవహారాల వార్షిక సభవారు పాలక విషయకమైనవని పట్లకంటె

ఆరోగ్యాభివృద్ధికై జరుగుతున్న కృషి

ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 21

"ఆరోగ్యాభివృద్ధికయి జరుగుతున్న కృషి" అనే శీర్షికపై ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రం నుండి నిన్న రాత్రి ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా, సమాచార శాఖల మంత్రి, శ్రీ పిడతల రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యకార్యక్రమం జాతి ఆరోగ్యాభివృద్ధిదాయకమైనదనీ అందరూ కలిగిఉండవన్నారు ఆయన ఇంకా ఇలా అన్నారు. "వనమూలికలతో, ఆకుపసర్లతో రోగాలు నయమవుతాయనే విశ్వాసం ఇప్పటికీ ఉంది. పూర్వపు రోజులలో వ్యాధులన్నీ దేవుడు తెచ్చిపెట్టినవనే విశ్వాసం ప్రబలంగా ఉండేది. వాగరికత ఎక్కువయిన కొద్దీ, ప్రజలకు వ్యాధి స్వరూపం, దానికి చికిత్సచేసుకునే మార్గాలు క్రమంగా అర్థమవుతున్నాయి. రామరాజశాస్త్రీయ దృక్పథం అలవరచుకుంటున్నారు. వ్యాధికారణాలు, చికిత్సా విధానాలను గురించి అనంతాక శాస్త్రవేత్తలు ఆధునిక శాస్త్ర పరికరాల సహాయంతో నిరంతరం పరిశోధనలు జరుపుతున్నారు

ప్రజల ఆర్థికాభివృద్ధికి ఆరోగ్యాభివృద్ధి అత్యవసరం. మనుషులు ఆరోగ్యంగా ఉండి, తమ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించ గలిగినపుడే జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం సఫలమవుతుంది

ఆరోగ్య పరిస్థితులు

ఆరోగ్యంగా ఉండటానికి అవసరమయిన పరిస్థితులు లేకపోవడం, బలవర్ధకమైన ఆహారం లేనందున దేహంలో రోగనిరోధకశక్తి స్వల్పంగా ఉండటం, నివసించటానికి తగినవసతి, పరిశుభ్రమయిన మంచినీటి సౌకర్యాలు లేకపోవడం, వైద్యచికిత్స అందుబాటులో లేకపోవడం- ఇవన్నీ దేశంలో ప్రజారోగ్య పరిస్థితి హీనంగా ఉండటానికి ముఖ్యకారణాలు.

ద్వితీయ ప్రణాళికలో కృషి

భారతదేశంలో జాతి ప్రజల ఆరోగ్యస్థాయిని క్రమంగా అభివృద్ధి చేసే ఉద్దేశంతో, ఇప్పుడున్న వసతులను పెంచటానికీ, వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచటానికీ ద్వితీయ ప్రణాళికలో వివిధ ఆరోగ్య పథకాలు రూపొందించ బడినవి. వైద్య సంస్థల స్థాపన, నివుణులయిన సాంకేతిక సిబ్బందిని సమకూర్చుకొనటం, అంటువ్యాధుల నిరోధం, పారిశుద్ధ్య కార్యక్రమాలను యితోధికంగా అమలుపరచటం, ప్రజల ఆరోగ్యస్థాయి పెంచటానికి కుటుంబ నియంత్రణవంటి సహాయక ఉద్యమాల నిర్వహణ మొదలయినవి జాతీయ విధానాలుగా పరిగణింప బడుతున్నవి

ఈ ఆశయాలకు అనుగుణంగా ద్వితీయ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలోని ప్రజారోగ్య పథకాలు రూపొందినవి. 1960-61 సంవత్సరంలో రాష్ట్ర ప్రజారోగ్యశాఖ రు. 72.87 లక్షల ఖర్చుతో 31 పథకాలు నిర్వహిస్తుంది. షెడ్యూల్డ్ విజిటర్ల శిక్షణ, నాటు మంత్రసానులకు శాస్త్రీయ శిక్షణ ఇచ్చేందుకూ, గ్రామప్రాంతాలలో మంత్రసానుల సౌకర్యంఅభివృద్ధిచేయటానికీ, పథకాలు అమలు పరుస్తున్నారు. 960 మంది చాయిలకు శిక్షణ ఇవ్వడం కోసం 1960-61 సంవత్సరానికి రు. 1.24 లక్షల కేటాయింపు జరిగింది.

మనరాష్ట్రంలో దాదాపు ప్రతి ప్రాంతంలోనూ కొద్దిగానో, గొప్పగానో మలేరియావ్యాధి ప్రజలను పీడిస్తుంటుంది. 1960-61 సంవత్సరానికి మలేరియా నివారణ కార్యక్రమాలకోసం రు 31 లక్షలు ఖర్చు జరుగుతుంది

అలాగే బోదకాలు వ్యాధి నివారణ జాతీయ కార్యక్రమంక్రిందఆంధ్రప్రాంతంలో పనిచేస్తున్న వైద్యదళానికయి 1960-61 సంవత్సరానికి రు. 8 వేలు ఖర్చు జరుగుతుంది.

క్షయవ్యాధి నివారణ

ప్రాణాలుతీసే జబ్బుల్లో క్షయవ్యాధి చాలా భయంకర మయినది. ఏటేటా మనదేశంలో యీ వ్యాధి సుమారు 25 లక్షలమందికి సోకుతుందనీ, 5 లక్షలమంది మృత్యువు వాతపడుతున్నారనీ అంచనా. ప్రజలకు, ముఖ్యంగా 21 సంవత్సరాల లోపువారికి యీవ్యాధి సోకకుండా చేయాలనే ఉద్దేశ్యంతో బి సి జి టీకాల ఉద్యమం 1948నుండి నిర్వహించబడుతున్నది. ఆరంభంలో అంతర్జాతీయ క్షయవ్యాధి నిర్మూలనోద్యమ సంస్థ తర్వాత ప్రపంచ ఆరోగ్యసంస్థ ఐక్యరాజ్యసమితి సహాయంతో ఈఉద్యమం కొనసాగుతున్నది. మనదేశంలో హైదరాబాద్, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం, కేంద్రాలలో ప్రదర్శన- శిక్షణసంస్థలు పనిచేస్తున్నాయి ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న తొమ్మిది క్షయవ్యాధి నివారణ దళాలు కొనసాగించటానికీ, కొత్తగా మరి మూడు ఏర్పాటు చేయటానికీ, కేంద్రసంస్థ నిర్వహణకూ 1960-61 సంవత్సరంలో రూ. 3 లక్షల కేటాయించడము జరిగింది.

రోగ నిరోధం

రోగనివారణ కార్యక్రమాలు ఎలా ఉన్నా, అసలు రోగాలబారిపడకుండా ఉండాలంటే దేహదార్ఢ్యం ముఖ్యావసరం. పుష్టికరమయిన ఆహార పదార్థాలు తీసుకోనిలోపం మన దేశ ప్రజలలో చాలా దుష్ఫలితాలకు దారితీస్తున్నది. మామూలుగా పెద్దవారికి 2400 నుండి 3000 కాలరీల ఆహార పదార్థాలు అవసరం. అయితే భారతదేశం లో సగటున 1950 కాలరీల ఆహారం మాత్రమే తీసుకుంటున్నారు అందులోనూ ప్రొటీన్‌లు, కొవ్వుపదార్థాలు, ఖనిజాలు, విటమిన్‌లు తక్కువగా ఉంటాయి. పుష్టికరమైన ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవలసిన యము దేశ ఆర్థికపరిస్థితి మేరకుపడటము మీద ఆధారపడి ఉంటుంది. అందుకని యీ లోగా మనం చేతులు ముడుచుకొని కూచునే వీలులేదు. ముఖ్యంగా గర్భిణీస్త్రీలు, బాలెంతలు, బడిపిల్లలు, కార్మికులు మొదలగువారి విషయంలో యీ లోపాన్ని తొలగించుకోడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆహార పరిశోధనలు

భారత వైద్య పరిశోధనసంస్థయీ సందర్భంగా అనేక పరిశోధనలుచేస్తూ విశ్వవిద్యాలయాలు, ఇతర సంస్థలలో వివిధ పథకాలు అమలుపరుస్తుంటుంది హైద్రాబాదులోని బలవర్ధకాహార పరిశోధనా కేంద్రం యీసంస్థ ఆధ్వర్యానే నడుస్తున్నది. పుష్టికరమైన ఆహార పదార్థాల పరిశీలన, దీనికి సంబంధించి విషయాలలో శిక్షణ ప్రజలలో ప్రచారంకోసం కరపత్రాలు గ్రంథాల ప్రచురణ, ప్రజాసంస్థలకు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకూసలహాలు ఇవ్వడం యీరీసర్చి లేబరేటరీద్వారా జరుగుతుంది. దక్షిణదేశానికి వసికివచ్చేటట్లు, చవకగా, పుష్టికరమైన ఆహారం లభించేందుకు వీలుగా శోధనపదార్థాలను నిర్వచిస్తూ యీలేబరేటరీవారు ఒక కరపత్రంకూడా ప్రకటించారు.

కుటుంబ నియంత్రణ

పోతే కుటుంబనియంత్రణ ఉద్యమం గురించి ఒక్కమాట. దీని ప్రధానోద్దేశం జననాలసంఖ్య తగ్గించి, మన ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా జనాభాను ఒకానొక నిర్ణీత స్థాయిలో ఉంచుకోవడమే. జనాభా ఎందుకు ఇంతవేగంగా పెరుగుచున్నదో ప్రతి వ్యక్తి ఆలోచించడం అవసరం. దేవుడు మనకు పిల్లలనిస్తున్నాడనే మామూలు కృషితోకాక, శాస్త్రీయ దృష్టితో దీనిని పరిశీలించడం కుటుంబ సౌఖ్యానికి దారితీస్తుంది

రాష్ట్రంలో ఇప్పటి కుటుంబనియంత్రణ కేంద్రాలను కొనసాగించడానికి, ఇంకా 48 కేంద్రాలను ఏర్పాటు చేయటానికి 1960-61 సంవత్సరంలో రు. 2.05 లక్షలు ఖర్చు జరుగుతుంది. గ్రామ ప్రాంతాలలో వైద్య చికిత్సా సౌకర్యాల కల్పనకృషిలో భాగంగా మందుపెట్టెల సప్లయి జరుగుతున్నది 1957-58, 1958-59, సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతంలోని జిల్లాప్రజారోగ్యశాఖాధికారులకు రు 26 వేల ఖర్చుతో 108 మందు పెట్టెలు పంచబడినవి వీటిలోని మందులు అయిపోతే, తిరిగి కొత్తమందులు కొని సప్లయి చేయటానికి 1960-61 సంవత్సరానికి రు. 91 వేలు కేటాయించడం జరిగింది.

సాంకేతిక కృషిపట్ల ఎక్కువ ఆసక్తి గలిగిన గ్రామసేవకులు జిల్లా అభివృద్ధి ఆఫీసరు, అభివృద్ధి శాఖలలోని సముచితమైన ఇతర ఉద్యోగాలకు ప్రమోటు చేయాలని సిఫార్సు చేశారు.

గ్రామ సేవకులను ప్రమోటుచేసి ఖర్చీ చేయడానికి కొన్ని ఖాళీలను కేటాయించే విషయం పరిశీలించవలసినదిగా మూడేళ్ళ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ప్రశంసనీయమైన సేవచేసిన గ్రామ సేవకులకు సెలక్షన్ గ్రేడ్లు ఏర్పాటు చేయాలని క్రిందటి జూన్‌లో శ్రీనగర్‌లో జరిగిన సమాజ వికాస వ్యవహారాల మహాసభకూడా సిఫార్సు చేసింది. వారి వారి యోగ్యతలనుబట్టి గ్రామ సేవకులను ముందు విస్తరణశాఖ ఆఫీసరుగానూ తర్వాత బ్లాకు అభివృద్ధి ఆఫీసరుగానూ ప్రమోటు చేయవచ్చునికూడా సిఫార్సు చేశారు

వ్యంగ్యరచన :

తలలు - రెండింతల కలలు

శ్రీ శిష్టా జగన్నాథం

లాంతరు స్తంభం మూర్ఖుడ్ ఆశయంలానించుకుంది రోడ్డుతలకాక్టుపెట్టుకొని బుర్ర గోక్కొంటూ నడుస్తున్న గుమస్తా ఆలోచనల్లాఉంది. చీకటి చిటికలో వెలుగు తెగులు అణచాలని నిశ్చయించి మరుక్షణంలో మళ్ళీ నిశ్చయించి నిశ్చయిస్తోంది.

ఆసమయాన మెడకి ఎనిమిదంగుళాల దూరంలోవున్న శూన్యంలో ప్రేక్షుదూర్చి, అలాగే ఆలోచనలు స్థిలుకుతూ వస్తున్నాయి రెండు మానవాకారాలు. రోడ్డురెండుకొనలమంచే పుట్టిన ఆ మానవులు మధ్యనున్న లాంతరుస్తంభం ఇచ్చిన వెలుగు కళ్ళకి అడ్డుకొని, ఒకళ్ళకొకళ్ళుగుర్తుపట్టారు. క్షణంసేపు అలాగేపట్టి దృఢంఎలాగో కొంత శ్రమచేసుకొని, అందులో కొంత ఆదాచేసుకొని అస్పష్టంగా

"ఒరేయ్ మీరు బెంగవాధంకదూ" అంటూ ఒకటి.

"మీరు సింగవాధం కదుట్రాఅబ్బీ" అంటూ ఇంకొకటి.

అంటూ లేక అన్నాయని అనుకొంటూ స్తంభం ప్రక్కన హత్తుకొన్నాయి. వీళ్ళిద్దరూ పూర్వకాలం దోస్తులుగా తెట్టపట్టాలు విగించుకొని ఒకటే పట్టాలీద పోతూండేవారు.

రానురానూ బెంగవాధంఘూరిపోయి పాతఫక్కీలు పోయి తన ఆశయాలని వేరోగేజ్‌లోకి విగించేసుకొని చిన్నారి ఉద్యోగంలో తన జీవితాన్ని కుదించి కుక్కేసి అలాఅలా ఉంటుండేవాడు. కాని మొన్న అంటే మూడ్లెళ్లక్రితం వున్న చిన్నఉద్యోగంకూడా ఆఫీసరు ఆతనిచేత నిర్బంధంగా శ్యాగం చేయించేయడంవల్ల ప్రస్తుతంఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజిలో గోళ్ళు గిల్లింగ్ శాఖలో సూపర్ వైజర్‌గా చేరాడు.

ఇక సింగినాధంసంగతి -జీలకర్ర సంగతి తెలుగు వారికి గ్లాస్కో, గొల్లభామలతో పెట్టవిద్య. వీడిఆశయాలు ఆదర్శాలూ బ్రాడ్ గేజవిలసి, విశాల దృక్పథం వీడిలో చాలా ఎత్తులు పరుచుకొని పడుకొందని మనం కనిపెట్టెయ్యగలం.

గంట తర్వాత ఒకహోటల్లో కాఫీ పోళికలోవున్నకషాయాన్ని గ్రోలుతూ పై రెండుతలలూ మనకికనిపించాయి; ఎవరి బిల్లువాడేకాక ఒకడిబిల్లు ఇంకొకడు చెల్లించుకొని స్నేహితునికి కాఫీ ఇప్పించేశామనే ధీమాతో రెండు తలలూ హుంచాగా ఊగుతూ బయట పడ్డాయి. పక్కనే రచయిత ఏర్పాటు చేసిన పార్కులో దుబ్బుగాపేర్కొన్న పచ్చగడ్డిమీద కూర్చుని మంచి చెడ్డా ఒకళ్ళకొకళ్ళు అర్థశాత్పర్యాలతో విప్పిచెప్పి సానుభూతి వసూలు చేసుకున్నారు. కడుపునిండా దుఃఖం దిగమింగి బెంగవాధం—

"ఒరేయ్ సింగివాధం. ఇలా ఐతే ఎలాగరా మనం విద్యార్జన చేసేసి ఇలా ఘోరంగా మన తెలివి తేటలన్నీ కాఫీతాగడంలోను, డబ్బుకి దహన సంస్కారాలు చేయడంలోను ఖర్చుపెట్టేస్తున్నాము.

"అవునమ్మీ! అయినామనంమాత్రం ఏంచేయగలం చెప్పు, ఉద్యోగం దొరకడంలేదాయె. ఎక్కడచూసినా విద్యావంతులంజలకంటే త్వరగా బిడ్యో ఎమ్మయ్యలు ఉత్పత్తి అయిపోతున్నారు. అవునుగానీ మనకి రాజకీయాలెందుకులే! ఏంచేద్దాం! నాదగ్గర ప్రస్తుతం ఐదురూపాయల చిల్లరమాత్రంవుంది." ఇలా సింగినాధం తనఆత్మకథ ప్రారంభించాడు. ఇద్దరూ ఆర్చేవాళ్ళే అవడంవల్ల తీర్చేవాళ్లుకూడా ఆర్చేస్తూ వుండడంవల్ల, వాళ్లకి ఉత్సాహం పోయింది..

ఈ సింగినాధం, బెంగనాధంలు విద్యేలో ఒకేబెంచి ఒకేబుక్కు వాడుకొన్నంత వాడిస్నేహితులు ప్రస్తుతం బెంగనాధం వివాహంకూడా చేసేసుకొని, తండ్రివద్దే ఉంటూ, ఆవచ్చిన కట్నం, కాఫీ, కిళ్లీ, స్కాస్టెన్‌లకి వెచ్చించి అహోరాత్రాలూ బెంగరాగం సాధన

ఆరోగ్య ప్రచారం

గ్రామీణ ప్రజానీకంలో ఆరోగ్య విషయాల చైతన్యం అభివృద్ధి పరచటానికి 1957-58 లో ఆరు వ్యానులు కొని తెలంగాణాలోని ఆరు జిల్లాలకు కేటాయించారు. మళ్ళీ 1959 60 లో 16 మిల్లి మీటర్ల ప్రొజెక్టర్లతో సహా రెండు వ్యానులుకొని తెలంగాణా ప్రాంతంలో ఆరోగ్య ప్రచారానికి వినియోగిస్తున్నారు. ఈపథకం కొనసాగించటానికి 1960-61 వ సంవత్సరానికి రు. 1.86 లక్షల కేటాయింపు జరిగింది.

ఆరోగ్యకార్యక్రమాలు అమలుపరచటానికి ప్రజల సహకారం అన్నింటికంటె ముఖ్యం. అందరి హృదయపూర్వక సహకారంతో వివిధపథకాలు అమలుజరిగి, అచిరకాలంలోనే దేశములో ఆరోగ్యస్థాయి ఉన్నత ప్రమాణాలు అందుకుంటుందని ఆశిద్దాం.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఖోస్లాబృందం నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 21

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఆంధ్రప్రదేశ్)పై సేద్యపు నీటి వనరులూ, విద్యుత్ సౌకర్యాల పరిశీలక బృందం ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసింది ఎంత నీరు లభ్యమవుతుంది, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల సమన్వయం, నిర్మాణానికి సంబంధించిన విషయాలు. నిర్మాణ కార్యక్రమాలు ఏ దశలుగా సాగించాలి, ఖర్చులూ, సేద్యపు నీటి వనరుల అభివృద్ధి, సాగు పద్ధతులూ- యీ మొదలైన విషయాలను యీ బృందం పరిశీలించింది.

ఆర్థిక వనరులనూ, తగు పాటిగా మాత్రమే దొరికే వనరులనూ పొదుపుగానూ, సమర్థంగానూ వాడేందుకు తగు సూచనలు చేసేందుకు జాతీయాభివృద్ధి సంస్థ 1958 మే నెలలో యీ సంఘాన్ని నియమించింది.

ఈ బృందంలో సభ్యులు వీరు: శ్రీ ఎన్. వి. గాడ్గిల్ (నాయకులు); శ్రీ బల్వంత్‌సింగ్ నాగ్, కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంస్థ నియమించిన వరద వ్యవహారాల ఉన్నతాధికారసంఘం మాజీ సభ్యుడు; శ్రీ ఎమ్. పి. మాత్రాని, వీరోరు రాష్ట్ర మాజీ ఛీఫ్ యింజినీరు; శ్రీ లాల్ సింగ్, పంజాబు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ డైరెక్టరు. శ్రీ ఎన్. వి. గాడ్గిల్ 1959 సెప్టెంబరులో యీ బృందం నాయకత్వం విరమించారు. డాక్టర్ ఎ. ఎన్. ఖోస్లా యీ బృందానికి నాయకులయారు. ఈ బృందానికి సహాయపడేందుకు ఒక సంప్రదింపుల సంఘంకూడా నియమించబడింది. అందులో సభ్యులు వీరు: డాక్టర్ ఎ. ఎన్. ఖోస్లా (1959 సెప్టెంబరు వరకూ), శ్రీ ఎస్. ఎన్. అయ్యంగార్, విద్యుచ్ఛక్తి వ్యవహారాల సలహాదారు, హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్; శ్రీ ఎమ్. ఎస్. తిరుమలై అయ్యంగార్, ఛీఫ్ యింజినీర్, హీరాకుడ్; శ్రీ ఎ.సి. మిత్రా, ఛీఫ్ యింజినీరు; శ్రీ ఎస్. డి. ఖన్‌గార్, శాస్త్రీ ఆనకట్ట ప్రాజెక్టు మాజీ జనరలు మేనేజరు. ఈ సంప్రదింపుల సంఘానికి కార్యదర్శి అయిన శ్రీ డి. ఎస్. బోర్కర్ సేద్యపునీటి వనరులూ, విద్యుత్ వ్యవహారాల పరిశీలక బృందానికికూడా కార్యదర్శిగా పనిచేశారు.

సిఫార్సులు

ఈ బృందం చేసిన ముఖ్యమైన సిఫార్సులివి:

1. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా కృష్ణాజలాల కేటాయింపులలో అవసరమైనసర్దుబాటుచేయడం. 2. కృష్ణా ఆరగాడిలో ప్రాజెక్టులు మంజూరు చేసేందుకు కనీసం 75శాతం జలాలు అందుతాయని అంగీకారం. 3. ఎడమ కాలువలో పూర్తి నీటి వస్లయికుక్కుట్టాన్ని పదిఅడుగులు తగ్గించడము. అంటే రిజర్వాయరులో నిలవ చేసిన జలాల తగ్గింపుమట్టం (ఆర్. ఎల్.) 520 (ఆర్. ఎల్) 510 మధ్య వుంటుంది. ఇందువల్లనగటున పాలుకు అదనముగా 42వేలఎకరాల విస్తీర్ణానికి రెండోపంట సేద్యానికి నీటివనరులు లభిస్తాయి. 4. చేసిన మార్పుల ప్రతిపదికపై నీలైనంతత్వరలో సవరించిన ప్రాజెక్టుఅంచనాలు తయారు చేయడం (యీ ఆనకట్ట డిజైనులో ముఖ్యమైన మార్పులుచేయడంవల్ల, ప్రాజెక్టుఅంచనాలు కూడా మారుతాయి కాబట్టి యిది చాలా అవసరం). 5. తుదిదశలో 15 వేల క్యూసెక్కులనీరు అందేటట్లు ఎడమవైపుకాలువకు డిజైనుతయారు చేయాలని, తొలిదశలో రాతివివరం తనూ పూర్తిచేసి 11 వేల క్యుసెక్కుల నీరు మాత్రమే అందేటట్లు నిర్మాణపు పని పొగించాలనీ ప్రాజెక్టుఅధికారులు చేసిన ప్రతిపాదనను ఆమోదించడం.

(ఇందువల్ల 11 వేల క్యుసెక్కుల నీరు అందడానికి వీలుగా తగ్గించేకాలువకు చివరభాగాన 3 1/2 లక్షల ఎకరాలకు అదనంగా సేద్యపు నీటి సౌకర్యాలు లభిస్తాయి. 75శాతం జలాలు అందుతాయన్న ప్రాతిపదికమీద యీఅదనపు సేద్యపునీటి సౌకర్యాలకల్పన సాధ్యపడుతుంది). 6. భద్రత దృష్ట్యా, గేట్ల ఎత్తు 40 అడుగులుగాక 44 అడుగులుండేట్లుస్పిల్ వే శక్తిని పెంపొందించడం. 7. తొలిదశలోనే ఆనకట్టనుపూర్తి ఎత్తుకు నిర్మించడం. (ఇందువల్ల నీటిని పూర్తి రిజర్వాయరు మట్టం (ఎఫ్.ఆర్.ఎల్.) 546 వరకూ నిలవచేయ వీలవుతుంది. అందువల్ల అదనంగా, సాలీనా 18 లక్షల ఎకరాలకు తొలి పంటకూ, 1.25 లక్షల ఎకరాలకు రెండోపంటకూ సాగునీటి సౌకర్యం లభిస్తుంది. ఇందుకు అదనముగా అయ్యే ఖర్చు రూ 25 కోట్లు). 8. తొలిదశలో 100 మెగావాట్ల జల విద్యుత్తును ఉత్పత్తిచేసేందుకు యేర్పాటుచేయడం. (ఇందుకు అదనంగా అయ్యేఖర్చు రూ. 4 కోట్లు. సాలీనా అదనంగా వచ్చేఆదాయము రూ. 70 లక్షలు. ఇందువల్ల ఈప్రాజెక్టు రాజధి పెరుగుతుంది). 9. భారీయంత్రాలేమీ, కొరతగావున్న యంత్

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైదరాబాద్, ఆగస్టు 20

బంగారం	182-4-0
ఆర్నోక్ చీఫ్	182-8-0
సవరన్	87-0-0
వెండి 100 తు॥	2-8-08

4 వ సంయుక్త వారము

రాజ్ కళా వారి

ఏక్ కే బాద్ ఏక్

ప్రఖ్యాత ఖవాలీతార షకీలాబాను భూపాలి, ఖవాలి కార్యక్రమం తన్మయుల జేయును.

అశోక్

హైదరాబాదు

మనోహర్

సికింద్రాబాదు

ఆటలు: 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ మరియు

షీష్ మహల్ - రాయ్‌చూర్.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

8 వ సంయుక్త వారము

కడుపుబ్బ నవ్వించు కమ్మని హాస్యరస చిత్రము.

భార్గవీ ఫిలిమ్స్

దేవాంతకుడు

(తెలుగు)

డా॥ ఎన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, కృష్ణకుమారి.

దర్శకత్వం: సి. పుల్లయ్య.

దీపక్

హైదరాబాద్

మినర్వా

సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30 గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్ మరియు మార్కండేయ-వరంగల్

అశోక్ - నిజామాబాద్.

—ఈస్ట్ ఇండియా రిలీజ్.

4 వ సంయుక్త వారము.

శ్రీకృష్ణసాయి ఫిలిమ్స్ వారి

వీరజగ్గడు (తెలుగు)

కమల్

హైదరాబాద్.

చిత్రా

సికింద్రాబాద్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ.

మరియు లక్ష్మీ - వరంగల్.

26-8-60 నుండి:

భారత్ - మహబూబ్‌నగర్.

తీరంధాజ్ - కరీంనగర్.

తదుపరి మార్పు:

ప్రభాత్ - నిజామాబాద్.

నవాబ్ - ఖమ్మం.

—పూజా విడుదల.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం, ఆగస్టు 23

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రభావతి ముస్రిఫ్: ఖయాల్. 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 జె ఎమ్. డొ మింగో: వయొలిన్, 1-15 క్యమర్ జహాన్: ఘజల్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు. 1-50 తె-వా, 2-00 క్యమర్ జహాన్: ఘజల్. 2-10 ఉ-వా, 2-20 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు. 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 సాహిత్యనందిని జీవిత చరిత్రలు వ్రాయడం ప్రసంగము గోరాశాస్త్రి, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 7-50 ప్రసంగం (ఉర్దూ), 8-00 శ్రోతలు కోరినపాటలు, 8-30 తె ఎం. డొమింగో: వయొలిన్, 8-40 ప్రభావతీముస్రిఫ్: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా. 9-30 జాతీయ రూపక కార్యక్రమము, 10-00 ప్రభావతీముస్రిఫ్: ఖయాల్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.(ఇ మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎవలె. 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 పి. కుప్పుస్వామి: వయొలిన్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 పి. కుప్పుస్వామి: వయొలిన్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయసంగీతము, 9-30 ప్రకటింపబడును, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తి ప్రబోధము, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 అధికార్ల నరసింగరావు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే), 1-00 పేరంటము స్త్రీల కార్యక్రమం 1-30 టి ఎస్. రాజరత్నంపిళ్ళై: నాదస్వరం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 వీణ: నిలయ విద్వాంసుడు, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సాహిత్యనందిని (హైదరాబాదు నుండి రిలే), 7-45 బొమ్మరిల్లుపాటలు 8-00 అధికార్ల నరసింగరావు, 8-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 9.00 ఆం-వా, 9-15 అష్టపదులు 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 పదాలు: ఎస్. పినాకపాణి, 10.30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

గోలకొండ గ్రంథాలయము

మురళీరవం:

లలిత సంగీత గీతమంజరి. రచన: మడిపడిగె బలరామాచార్యులు ప్రచురణ: అరుణశ్రీ గ్రంథమాల, సికింద్రాబాద్ 64 పుటలు, వెల గూపాయిన్నర. ప్రాప్తి స్థానాలు: శ్రీరామా బుక్‌డిపో, దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్స్- సికింద్రాబాద్, క్వాలిటీ పబ్లిషర్స్, విజయవాడ-2

సాప్త పదీన మైత్రి మాత్రమే కాక బహు సంవత్సర సాన్నిహిత్యం కవి పండితులతో సాధించుకున్న శ్రీ బలరామాచార్యులు భ్రమరకీట న్యాయముగా రచయితగా రాపిడి పడిన వ్యక్తి. దానికి తోడు శిల్పిదృష్టి, సంగీతశక్తి, కలియలోనిన రక్తిగూడు కట్టుకున్న వ్యక్తి కూడా. కాబట్టి రచన, వర్ణనాసామర్థ్యం, సంగీత నైపుణ్యం- యీ మూడూ తానువ్రాసే గీతాల్లో రంగరించే సాధకుడు. ఈ గీత సంపుటిలో మొత్తం 63 గీతాలున్నాయి. చిర స్మరణీయుల్ని గురించి, దేశభక్తి స్ఫూర్తిని గురించి, ప్రేమనుగురించి, ప్రకృతి సిద్ధవస్తువులను గురించి వివిధమైన గీతాలిందులో రచించబడ్డాయి. సమాజంమీద చెణుకు గీతాలుకూడా పొదిగారు. చిత్రకారునికుండే సౌందర్య దృక్కోణము, సంగీతజ్ఞునికుండే శ్రవణ సౌఖ్యభావుకత యీ గీతాల్ని అందగిస్తున్నాయి. రచనా ప్రక్రియలో మాత్రం చాల గీతాలింకా సాధన దశను దాటలేదనిపిస్తుంటాయి.

ముఖచిత్రం, ముద్రణ కూడా ఆకర్షకంగా ఉన్నాయి.

చెల్లాయి:

సాంఘిక నవల. రచన: లంకే శేషగిరిరావు. పబ్లిషర్స్: శ్రీ సాయిబాబా పబ్లికేషన్స్, మారీసుపేట, తెనాలి-2. 60 పేజీలు, 50 న.పైసలు.

సాంఘిక నవల అని ముఖపత్రంమీద నే వ్రాసిఉండడం వల్ల తప్పమామూలుగా చూస్తే ఏ డిటెక్టివు నవలో అనుకోవలసివచ్చే అతి సాధారణ గెటప్‌లో వెలువరించబడిన సర్వసాధారణ సాంఘికనవల ఇది. శారద అను మంచి అమ్మాయి మీద కన్నువేసి ఆమె ప్రేమించి పెండ్లాడిన ప్రసాద్‌ను ఆమెనుండి విడదీసి ఆమెను బలాత్కరించబోయిన కామేశం అనే విలన్ ఆమె హృదయ సౌకుమార్యానికి ప్రభావితుడై ఆమెను చెల్లాయిగా భావించబూనడం ఇందులో ప్రధాన కథ. కథ నడవడంకోసం ఇంకొన్ని పాత్రలూ, ప్రదేశాలూ, సంఘటనలూ వస్తాయికూడా.

శ్రీమద్భగవద్గీత- బుర్రకథ:

రచయిత: జాతీయ కవిభూషణ శ్రీ వారణాశి సత్యనారాయణ శాస్త్రి, కృష్ణాయపాలెం, తాడేపల్లిగూడెం తాలూకా, ప. గో. జిల్లా. 70 పేజీలు, 50 న.పైసలు.

ప్రస్తుత యుగంలో శ్రీమద్భగవద్గీత బహు ప్రక్రియల్లో ప్రజాదరాన్ని పొందడానికి రచయితలద్వారా ప్రయత్నం చేసుకుంటుండడం అభినందనీయ విషయమే. ఈ రోజుల్లో సవ్యాఖ్యాన భగవద్గీతా ప్రచురణలు చాలా లభిస్తున్నాయి. సుబోధకత్వానికి, ఆత్మతృప్తికి, భక్తి ప్రదర్శనానికి యీ ప్రచురణలు యథాశక్తి ఉపయుక్తమౌతూనే ఉన్నాయి. బుర్రకథ రూపంలోఉన్నది కావున యీ రచన ప్రయోగ పూర్వకంగా రక్తిని సాధించగలదేమో.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కమిటీ ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 21

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ఎన్నికలు జరిగినప్పుడు శ్రీ కె. రాధాకృష్ణరెడ్డి ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి రాధాకృష్ణరావు, జి. అంజయ్యరెడ్డి కార్యదర్శులుగా ఎన్నుకోబడినారు.

కొత్తగా ఎన్నికైన కార్యవర్గం నేడు గాంధీభవనంలో సమావేశమౌతున్నది

స్వీకారం:

కొత్త పత్రికలు

ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 న వెలువడిన యీ క్రింది మూడు పత్రికలూ మా కార్యాలయం చేరినవి.

మేధావి:

విద్యా విషయక మాసపత్రిక, వార్షిక చందా రు 3. కార్యాలయం: 4-7-1001, ఇసామియా బజారు (మోతీమార్కెట్‌కు ఎదురుగా), హైదరాబాద్.

మన విద్యావిధానం, ఉపాధ్యాయుడు, అతని సాంఘిక, నైతిక వైజ్ఞానిక సమస్యలు, ఉపాధ్యాయ సంఘాల ప్రాముఖ్యంలాటి అంశాలకు చర్చావేదికగా ఉంటూ, విద్యావంతులైన మధ్యతరగతి మేధావులకు కూడ ప్రాతినిధ్యం వహించే ఆశయముతో నెలకొల్పబడిన యీ పత్రికకు చాలకాలంలో ఉపాధ్యాయుడుగా, హైదరాబాద్ ప్రభుత్వోపాధ్యాయ సంఘాధ్యక్షుడుగా ఉండి ఉపాధ్యాయుల సమస్యల్ని పూర్తిగా ఆపగావాన చేసుకొన్న శ్రీ వి. పి. రాఘవాచార్యులు సంపాదకులు.

మన విద్యా సమస్య, లోకాభిరామాయణం, నా అనుభవాలు, పిల్లలుగల తలితండ్రులకు, బాలభారతి, అధ్యాపక సంఘాల కార్యకలాపాలు అనే చక్కని శీర్షికలేగాక మన విద్యావిధానంపై ప్రభుత్వ వైఖరిని గూర్చి శ్రీ రాఘవాచార్యులు, సాంస్కృతిక విలువల సంఘర్షణపై డా॥ వ్యాస తీర్థ, పాఠ్యపుస్తకాల లక్షణాలపై ఆచార్య కె. వేదాంతాచార్యులు వ్రాసిన వ్యాసాలు, సత్తిరాజు స్వరాజ్య లక్ష్మిగారి బాలసాహిత్య రచన యీ తొలిసంచిక నలంకరించాయి. విద్యాశాఖాధికారుల సర్క్యులర్లు కూడ ఆంగ్లంలో ముద్రించబడినవి. మొత్తంమీద పత్రిక ఉన్నత స్థాయిలో ఆకర్షణీయంగా ఉంది.

ఉపాధ్యాయులు, ఎస్. జి. టి. లు, తదితర వర్గాల్ని యిది విశేషంగా ఆకర్షించగలదని ఆశిస్తున్నాము.

యువజన:

యువజన (విద్యార్థి యువజన మాసపత్రిక) ప్రథమ సంచిక మా కార్యాలయానికి చేరింది ప్రసాద్, వాసిరెడ్డి సత్యనారాయణ, జి. వి. నారాయణరావులు దీని సంపాదక వర్గ సభ్యులు. గుంటూరునుండి వెలువడే యీ పత్రిక వెల పావలా, సంవత్సర చందా రు. 3. ఆగస్టు 15 సందర్భంగా ముఖపత్రంమీద ముద్రింపబడిన తెనాలి రణరంగ చౌక్‌లోని ఆగస్టు పోరాటపు అమరవీరుల స్మృతి చిహ్నం ఫొటో చాల ఉత్తేజకరంగా ఉంది. నాటక, సినిమా, క్రీడా, వైజ్ఞానిక, కవితా వేదికలు యీ ప్రథమ సంచికలో ఉన్నాయి. శ్రీ శ్రీ కొడవటిగంటి, శ్రీనివాస చక్రవర్తి, జి. సాంబశివరావుల రచనలు బాగున్నాయి, పత్రికను అయోమయ సిద్ధాంతాత్మక సమస్యాత్మక చర్చావేదికగా చేయకుండా బహుజన సమ్మతమైన ఆకర్షక ప్రక్రియగా రూపొందిస్తూ నడుపుతారని ఆశ.

ఆంధ్ర వాణి:

శ్రీ ఆర్. వి. రామారావు సంపాదకత్వాన వెలువడుతున్న ఆంధ్ర వాణి వారపత్రిక ప్రథమ సంచిక (ఆగస్టు 15) మా కార్యాలయం చేరింది. విడిప్రతి వెల 15 న.పైసలు, అర్ధసంవత్సర చందా రు.6, సంవత్సర చందా రు 10.

ఇందులో "రాజేశ్ లేఖలు" చాలా బాగున్నాయి. దీన్ని సీరియలైజ్ చేయడం బాగుండగలదేమో. ఇందులోని ఒక విచిత్ర ప్రత్యేకరచన "ఆంధ్ర వాణి పత్రికా, దాని అధిపతి గారు" అన్న శీర్షికనుగల సంపాదకుని పరిచయం. శ్రీ భాస్కరభట్ల కృష్ణారావు రచించిన సైకిల్ దొంగ అను కథ, చార్మికోద్యమంపై శ్రీ కోదాటి రాజమల్లు, తెలంగాణలో మద్యనిషేధావసరంపై శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, సహకార వ్యవసాయాన్ని గూర్చి శ్రీ సి. మాధవరెడ్డి కార్మికోద్యమ కర్తవ్యాలపై శ్రీ కోదాటి రాజమల్లు వ్రాసిన వ్యాసాలు దాశరథి, సుప్రసన్న, కేశవరావుల కవితలు ప్రథమ సంచిక నలంకరించాయి. బాలసాహితి శీర్షిక క్రింది రచన ఉదాత్తంగా లేదు. సినిమా శీర్షికకూడా ఉంది. భౌతిక విప్లవానికి, భావ విప్లవానికి కృషిచేసే ధ్యేయంతో సమాజంలోని కులమత, ముఠా సంకుచితత్వాలను ప్రతిఘటిస్తూ పరిపాలనలోని అవకతవకల్ని, అవినీతిని అరికట్టే ఆశయంతో ప్రారంభమైన యీ పత్రిక "ఆరంభ శూరత్వం"తో సరిపెట్టక తన ఆశయ సాధనకు కృషి చేస్తే తెలుగునాడుకు కొత్త పోకడలో మరోపత్రిక లభించినట్లు కాగలదు

పత్రిక ఎడిటింగ్, వాఖ్యల సాయి తక్కువగా ఉన్నా శ్రీ మాధవరెడ్డి, రాజమల్లుగార్ల వ్యాసాలు, భాస్కరభట్ల కథ ఉత్తమంగా ఉన్నవి. "ఆంధ్ర వాణి సవినయ నివేదన!!!" అంటూ మూడు ఆశ్చర్యార్థకాలంతో పతాక శీర్షిక పెట్టబడింది. ఆ నివేదన ఏమిటో పై శీర్షికలోనే రావడం ఉత్తమ పత్రికా సాంప్రదాయం. పైగా ఆ ఆశ్చర్యార్థకాలెందుకో? "రనోవర్" విషయాలను సరిగా సూచించడం జరగలేదు. ఫలానిపేజీ చూడుడు, ఫలాని పేజీ తరువాయి అనేవి దిన, వారపత్రికలలో కచ్చితంగా పాటించవలసిన నియమం. పాటించబడకపోవడంవలన "కంటిన్యుటీ" పాఠకుడికి సరిగా తెలియకుండా పోతుంది.

అయినా యీ పత్రిక యిదేవిధముగా యిన్ని పేజీలు వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడే రచనలు, అవినీతి, విద్రోహకచర్యల్ని నిర్భయంగా ప్రకటించ గల్గితే తెలుగు దేశానికి ఎంతో సేవచేయగలదనడములో సందేహంలేదు.

"మొగల్-ఎ-ఆజం":

హైద్రాబాద్ ప్రేక్షకుల ఆదరాభిమానాలు

దేశం మొత్తంమీద ఒక్కవారంలో ఒక్క "ప్యాలెస్" ద్వారానే 46 వేల రాబడి

బ్రహ్మాండమైన వ్యయ ప్రయాసలతో 120 లక్షలు వెచ్చించి కె అసిఫ్ "మొగల్-ఎ-ఆజం" నిర్మించి చలనచిత్ర పరిశ్రమలో ఒక అపూర్వ స్థానాన్ని సాధించుకుంటే ఆ చిత్రం పట్ల అధికాదరాభిమానాలు చూపి హైద్రాబాదు ప్రేక్షకులు సినీ చరిత్రలోనే ఒక ఆధిక్యతను పొందారు.

మొగల్-ఎ-ఆజం రాబడిలో హైద్రాబాద్‌కు అందునా ప్యాలెస్ టాకీస్‌కు ప్రథమ స్థానం లభించింది. యావద్దేశంలోను మిక్కిలి పెద్దదని భావించబడే బొంబాయి మరాఠా మందిర్‌లో మొదటి వారంలో రు. 37 వేలు రాబడిరాగా ఒక్క హైద్రాబాద్ ప్యాలెస్ టాకీసు కలెక్షన్లు రు. 46 వేలు ఉన్నాయి.

అంతేకాదు-

నిర్మాణంలో హైద్రాబాద్ పాత్ర

మొగల్-ఎ-ఆజం నిర్మాణంలో కూడా హైద్రాబాద్ ఒక విశిష్టపాత్ర నిర్వహించింది. మొగల్ సామ్రాజ్యం నాటి దుస్తులు, ఫర్నిచర్, ఆయుధాలు, ఆభరణాలు తయారు చేయడంలో హైద్రాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియంలోని వస్తుశాలం ఎంతో ఉపయోగపడి, వాడబడింది. మిసీర్ ప్యాలెస్‌లోని వస్తుసామగ్రి కూడా వినియోగమైంది. ఆగస్టు 12న బొంబాయిలోని జహాంగీర్ ఆర్ట్ గ్యాలరీలో యీ చిత్ర నిర్మాణంలో వాడబడిన దుస్తులు, ఆభరణాలు, ఫర్నిచర్, ఆయుధాల "చారిత్రక ప్రదర్శనం" ఒకటి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రారంభింపబడింది. ఈ ఉత్సవదృశ్యాదిగువచిత్రంలో చూడగలరు.

ఎడమనుండి కుడికి: శ్రీ కె. తాతారావు (గోల్కొండ పత్రిక), మహమూద్ వహియుద్దీన్ (రహెనుమాయె దక్కన్), నటుడు పృథ్వీరాజ్ కపూర్, సంగీత దర్శకుడు నౌషదలీ, నిర్మాత కె. అసిఫ్, సిరాజుల్ హసన్ అన్సారీ (బోర్ అడ్వర్ టైజర్స్), శ్రీ బి. నాగేశ్వరరావు (దక్కన్ క్రానికల్.)

దేశంమొత్తంమీదనుండి 150మంది పత్రికా ప్రతినిధులను శ్రీ అసిఫ్ బొంబాయికి ఆహ్వానించి వారికి సర్వవిధసౌకర్యాలూ సమకూర్చి ఘనంగా మర్యాదచేసి జులై 30న మరాఠా మందిర్‌లో అఖిలభారత ప్రివ్యూ ఇవ్వడం పాఠకులకు తెలిసిన అంశమే ఇటువంటి ప్రయత్నంకూడా సినీ చరిత్రలో అపూర్వమనే చెప్పాలి ఈ సందర్భంగా చిత్రంలో అనన్య ప్రతిభను సంపాదించుకోగలిగిన "షీష్ మహల్" సెట్‌పై హైద్రాబాద్ నుండి వెళ్ళిన ప్రతినిధులు చిత్ర నిర్మాణంలో ప్రముఖులైన వారితో కలిసి ఫొటో దిగారు (దిగువ చిత్రంలో మన హైద్రాబాద్ ప్రతినిధులను చూడగలరు.)

అఖిల భారత ప్రివ్యూ పిమ్మట ఆగస్టు 4న మరో విశిష్ట సంఘటన జరిగింది. "ప్రీమియర్ షో" ఆ రోజున జరిగినప్పుడు అదొక సినిమా ఉత్సవంగా కాకుండా మొత్తంబొంబాయిలో ఒక ప్రముఖ సామాజికోత్సవంగా రూపొందింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ యీ ఉత్సవానికి ప్రధానాతిథి. (దిగువ చిత్రంలో శ్రీ చ్యవన్ నిర్మాత ఆసిఫ్‌ను అభినందిస్తున్న దృశ్యం గమనించగలరు.)

ఈ "ప్రీమియర్ షో" ఎందరినిఆకర్షించింది? విన్నారా! మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గ సభ్యులే కాదు శ్రీ మోరార్జీ దేశాయ్, శ్రీ హోమీమోడీ, శ్రీ రుస్తుం మాసాని, అణుశక్తి కమీషన్ అధ్యక్షుడు డా॥ హోమీభాభా, శ్రీనివాస్ తాతా, శ్రీ జె. డి. చోక్సి, శ్రీ జె. సి. జైన్, డా॥ రఫీక్ జకరియా, బ్రిటన్‌లోని భారత హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కూడా హాజరైన వారే!

ఇక సినిమా రంగంనుండి అయితే- రాజకపూర్, సమ్మీకపూర్ కుటుంబాలు. ఎ ఆర్. కర్దార్, బి. ఆర్. చోప్రా, చందూలాల్ షా, దేవ్ ఆనంద్, కల్పనా, మీనాకుమారి, కమల్ అమ్రోహి, రాజకుమార్, అజిత్, సిమ్మి, నూతన్, తనూజా, శ్యామ, నందా, వహీదా రెహమాన్, విజయలక్ష్మి, ఇంకా ఎందరో...

ఇప్పుడు మొగల్-ఎ-ఆజం వంద కేంద్రాల్లో క్రిక్కిరిసిన ప్రేక్షకులతో విజయవంతమైన మూడో వారంలో నడుస్తున్నది.

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ యింట దొంగతనం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

విశ్వవిద్యాలయాల గ్రాంటుల్ కమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి దేశ్‌ముఖ్, శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ల యింటిలో నిన్న దొంగ ప్రవేశించిఆరు వెండి పాత్రలు, ఒకవిలువైన గడియారం, పెన్ను అపహరించాడు.

పెరటినుండి కిటికీ తీగలు కత్తిరించి దొంగలు భవనంలో ప్రవేశించారు. శ్రీ దేశ్‌ముఖ్ గృహంతుగ్లక్ రోడ్ పోలీసు స్టేషన్ దగ్గరేఉన్నది.

ఆఫీసు గదిలో నిద్రిస్తున్న చప్రాసీ శబ్దంవిని కేకలు పెట్టాడు కాని అప్పటికే దొంగ పారిపోయాడు.

సంస్కృత అధ్యాపకులకు జీతాలు లేవు

మహబూబాబాద్, ఆగస్టు 21

హైద్రాబాద్ సంస్కృత విద్యా కౌన్సిల్ క్రింద యీ తాలూకాలో పనిచేస్తున్న సుమారు 10 మంది సంస్కృత ఉపాధ్యాయులకు గత తొమ్మిది మాసాలనుండి జీతాలులేవని తెలుస్తున్నది (మా. వి)

వాతావరణ వార్తలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

టర్నింట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఆగస్టు 20

(వల్లా ఒక్కంటికి 120 శేర్లు)

వానకర్రాలు	68-0-0 71-0-0
గర్కలు	59-0-0 61-0-0
పాలకుర్లు	65-0-0 67-8-0
24 నంబర్లు	75-0-0 77-0-0
బంగారుతీగెలు	71-0-0 75-12-0
గుజ్జులు	68-0-0 71-0-0
గొట్టె బియ్యం	58-0-0 60-0-0
కుసుమబియ్యం	66-0-0 67-8-0
దొడ్డు బియ్యం	61-0-0 64-0-0
వెంబరు బొ॥	64-0-0 67-0-0
సాంబర్లు పా॥	
కొత్తసాంబర్లు	73-0-0 81-0-0
మాకలు	41-0-0 50-0-0
వరంగల్ సాం. పా॥	
బన్సీగోధుమలు	72-0-0 78-0-0
కుస్మలు	64-0-0 67-8-0
కందులుపెద్దవి బొ॥	52-0-0 55 0-0
కందులుచిన్నవి బొ॥	45-0-0 50-8-0
మినుములు	52-0-0 56 0-0
పెసలు	49-0-0 50-0-0
శెల్లం	54-0-0 66-8-0
పెసళ్ళు బొ॥	48-0-0 54-8-0
తెల్లజొన్నలు	49-0-0 51-0-0
పచ్చజొన్నలు	45-0-0 47-0-0
మిరపకాయలు	175-0-0 240-0-0
పసుపు	120-0-0 126-0-0
ఉల్లిగడ్డ బొ॥	12-0-0 14-8-0
చింతపండు బొ॥	80-0-0 115-0-0
నల్లనువులవలు	40-0-0 41-8-0
తెల్లనువులు	175-0-0 190-0-0
నడ్లలు	50-0-0 52-4-0
పెద్ద కందిపప్పు	74-0-0 78-0-0
చిన్న కందిపప్పు	66-0-0 68 0-0
శెనగపప్పు	55-0-0 60-0-0
పెసరపప్పు	72-0-0 74-0-0
మినుప పప్పు	74-0-0 77-0-0
ఆముదాలు	70-0-0 71-0-0
లంకపిండి	50-0-0 51-0-0
ఇలాతికాయ చి॥	83-0-0 84-0-0
యెర్రనువ్వులు	145-0-0 15[illegible]-0-0
యెర్రబొబ్బర్లు	52-0-0 54-0-0
(12 శేర్ల మణుగు)	
అల్లం	12-0-0 18-0-0
యెల్లిగడ్డ	4-8-0 5-8-0
పల్కుమూటె	21-14-0 22-0-0
ఆలుగడ్డ	5-0-0 5-8-0
(16 శేర్ల మణుగు)	
ధనియాలు	18-0-0 21-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకో వచ్చును.

రు. 6/- రిస్ట్‌వాచీ

15జువల్సు రిస్టువాచీ సైన్ ఫిట్టంతో 10 సంవత్సరముల గ్యారంటీ యివ్వబడినట్టిది రు. 6/-లకే లభించును. పోస్టేజి రు. 1-25 అదనం.

నోటు:- సరైన అడ్రసు మ ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency, (G. P.H.)Adarsha Nagar, Azadpeer DELHI.

ఆఖరి వారము

కమాల్ అమ్రోహీస్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

రాయల్

హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

(Trupix)

4 వ సంయుక్త వారము

పద్మరాజా వారి

* విమల *

(తెలుగు)

సాగర్

హైదరాబాద్.

అజంతా

సికింద్రాబాద్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు మరియు

రాజరాజేశ్వరి- వరంగల్.

—భ్రమియా విడుదల

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

అధునాతన ప్రపంచములోని అద్భుత సన్నివేశముల చిత్రించిన ఉత్తమ వినోద చిత్రము.

ముకుల్ పిక్చర్స్ సమర్పించు ఆర్. ఎల్. సూరిస్

"సూపర్ మాన్"

తా॥ నిరూపరాయ్, కైరాజ్, సీత, తివారి, రేణుమాకర్, హెలెన్, (సూపర్ డాగ్ అండ్ గుట్టు).

దర్శకత్వం: అనంత ఠాకూర్ సంగీతం: సర్దార్ మాలిక్ లిరిక్స్: ప్రేమ్‌ధవన్

జమ్‌ఖుద్ మహల్ హైదరాబాదు. నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

రాజేశ్వర్ సికింద్రాబాదు. నేడు 2 ఆటలు: 6-30, 9-30గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్. (కాంప్లిమెంటరీలు చెల్లనేరవు)

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

(Trupix)

ప్రకటన

మా క్లయింట్లు శ్రీ వెంకటేశ్వర కో ఆపరేటివు హౌసింగుసొసైటీ, ఖైరతాబాదువారు, ఖైరతాబాదు కాపురస్తులు, లేటు అహమ్మద్ మీర్జా గారి వారసులగు ఖైరతాబాదు కాపురస్తులు, లేటు రహత్ అలీమీర్జాగారి కుమార్లు (1) శ్రీ మహమ్మద్ మీర్జా, (2) శ్రీ హిదయత్ అలీమీర్జా, సదరు రహత్ అలీమీర్జాగారి కుమార్తెలు, (3) శ్రీమతి అమీరున్నీసాబేగం, (4) ప్రస్తుతం పూనా కాపురస్తురాలు శ్రీమతి లియాకతున్నీసాబేగం తరఫున పజంట్లు పై 1,2,3 వారలు, (5) మీర్జాహిమాయత్ అలీగారి కుమారుడున్నూ శ్రీమతి జైబున్నీసాబేగంగారి భర్తగారునూ అగు శ్రీ మీర్జాఅబ్బాస్ అలీఖాన్, మీర్జాఅబ్బాస్ అలీఖాన్ శ్రీమతి జైబున్నీసాగారి కుమార్లు (6) శ్రీ మీర్జామహమ్మద్ అలీఖాన్, (7) శ్రీ మీర్జానాదర్ అలీఖాన్ (8) శ్రీ మీర్జాహసన్ అలీఖాన్, 6, 7, 8 వారల సోదరి (9) శ్రీమతిజీనతున్నీసాబేగం గార్ల వద్దనుండి యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఖరీదుచేయుటకు అంగీకరించివారలవలన 16-8-1960 తేదీ గల విక్రయ ఎగ్రిమెంటును పొందియున్నారు.

కావున షెడ్యూలు ఆస్తియందు ఏవరికైననూ ఎట్టి హక్కు భుక్తములైననూ వుండి వారికి యీ విక్రయం విషయములో మొట్టి అభ్యంతరములైననూ వున్నయెడల అట్టివారు తమ హక్కులనూ అభ్యంతరములనూ యిప్పటినుండి ఒక నెల రోజుల లోపల మాకు తెల్పియజేయవలసినది. లేని యెడల అట్టివారు వారిహక్కులనూ అభ్యంతరములనూ వదలుకున్నట్లుగా భావించి మా క్లయింట్లు విక్రయయేర్పాట్లను పూర్తిచేసుకుని విక్రయ దస్తావేజును వ్రాయించుకొనబోవుచున్నారు.

పడమర హైదరాబాదు షెడ్యూలు తాలూకు, షేక్‌పేటలో పాత సర్వే 129/12 నంబరుకు సరియైన సర్వే 260 నంబరులో

తూర్పు: క్రయదార్ల తాలూకు ఖైరతాబాదులోని 94, 96 సర్వే నంబర్ల భూమి

దక్షిణం: డిటో వారి తాలూకు షేక్‌పేటలోని సర్వే 263 నంబరు భూమి

పడమర: షేక్‌పేట గ్రామం తాలూకు సర్వే 258, 259, 261 నంబర్ల భూమి

ఉత్తరం: ఇరమంజిల్ తాలూకు భూమి

యీ హద్దుల మధ్యస్థమగు సుమారు 5½ యకరముల స్థలం.

6-2-655 ఖైరతాబాద్ హైదరాబాద్. తేది: 20-8-1960 } కొసరాజు సూర్యనారాయణ అడ్వొకేటు. M. A., B. L.

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు, టెండరు నోటీసు నెం. ఎస్. సి. డబ్ల్యు. డబ్ల్యు. 186 డబ్ల్యు/97 తేది 7-8-1960 ప్రకారము దిగువపనికి టెండర్లు అంగీకరించుటకు నిర్ణయించబడినట్టి 12-7-1960 తేదిని, టెండరర్ నోటీసు నెం. ఎస్. సి. డబ్ల్యు. డబ్ల్యు. 186 డబ్ల్యు/97 తేది 18-7-60 ప్రకారము 12-8-1960 కి పొడిగించబడియున్నట్టి దానిని తిరిగి 12-9-1960 కి పొడిగించబడినదని తెలియజేయుచున్నారు.

పని పేరు: 1-10-1960 నుండి 31-3-1962 వరకు సంవత్సరపు సెక్షనల్ కంట్రాక్టు:-

(ఎ) రు. 50,000/- వరకు రిపేర్లు, మెయింటెనెన్స్ మరియు నూతన పనులు.

(బి) దిగువ నుదాహరించిన సెక్షనుకు ఒకే పర్యాయము ప్రతి పనికి రు. 5,000/- లకు మించకుండా రిపేరు పనులకు చిన్న మొత్తములో వస్తువుల సప్లయి:-

జోనల్ ప్రాంతము	పనియొక్క డిపాజిట్ అంచనా విలువ రు.	డిపాజిట్ పైకం రు.	వస్తువుల సప్లయి అంచనా విలువ రు.	డిపాజిట్ పైకం రు.
వెస్టరన్ డివిజన్				
హుసేన్ సాగర్ జంక్షన్ నుండి వాడివరకు (హుసేన్ సాగర్ జంక్షన్ మరియు వాడి మినహా)	1,50,000/-	3,750/-	10,000/-	800/-

ఇతర వివరములు, టెండరు ఫారములను ప్రతిదానికి రు. 2/- లు చెల్లించిన, డివిజనల్ సూపరింటెండెంట్, (ఇంజనీరింగ్ బ్రాంచి) నుండి 10-9-1960 మధ్యాహ్నం 12-00 గం॥ లోపు పొందవచ్చును.

గొప్పవేలం అమ్మకము

28-8-1960 ఆదివారం సా॥ 4-00 గం॥

నికింద్రాబాద్ మునిసిపల్ హద్దులలో లాలాగూడవద్ద రైల్వే లైను సమీపమున "కోహి-మౌలాఅలీ"కి పోవు సిమెంట్ రోడ్ పైన, కీర్తిశేషులైన నవాబ్ మొయినుద్-దౌలా బాగ్; 1953 సి. ఎస్. నం. 7 లోగల సుల్తాన్ జహాన్ బేగం (వెర్సస్) జహీర్ యార్ జంగ్ హైకోర్టు ఉత్తరువు ప్రకారము అమ్మబడును. 8 ఎకరముల వైశాల్యపు భూమిలోగల నాలుగు గొప్ప ఒకటి మరియు రెండు అంతస్తుల బంగళాలు సారవంతమైనతోట, మంగుళూరు పెంకుటిల్లు ఒక వాడకపు నూతి గలిగినట్టిది ఒక లాటుగాను, సిమెంటు రోడ్ పైన బంగళాకు ఎదురుగా ఒక ఎకరపు ప్లాటు ప్రత్యేకముగా ఎక్కువ పాటదారుకు అమ్మబడును.

వివరములకు సంప్రదించండి.

జె. మూసా అండ్ సన్స్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్.
దివాన్ దేవిడి, ఫోన్ నెం: 5111,

ప్రకటన

హైదరాబాద్ కెమికల్స్ & ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(1956 కంపెనీల చట్టము 417 (2) సెక్షను ప్రకారము నోటీసు)

కేంద్రప్రభుత్వ మంజూరీతో, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నిర్ణయించిన ప్రకారము వేతనము చెల్లించి, మరొక సంవత్సరము కాలము కంపెనీకి మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఎస్. భగవాన్ దాస్ A. F. I. A. P., I. A. S గారిని నియమించుటకుగాను కేంద్రప్రభుత్వ అనుమతికొరకు 1956 కంపెనీలచట్టపు 269 మరియు 310 సెక్షనులప్రకారము కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు తయారుచేయబడుచున్నదని ఇందుమూలమున కంపెనీ సభ్యులందరకు తెలియజేయనైనది.

హైదరాబాద్ కెమికల్ & ఫర్టిలైజర్స్ లిమిటెడ్ తరఫున

(ఎమ్. ఎఫ్. మసూద్)

Edted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad A. P.

కెనడా సైనికులపై జరిగిన దౌర్జన్యానికి 'క్షమాపణ'

రాల్ఫ్‌బంచ్‌కు వ్రాసినలేఖలో కాంగో సర్వసేనాని వివరణ

న్యూయార్క్, ఆగస్టు 21

కాంగో సైనికాధికారి కల్నల్ మోబుతు గత గురువారం లియోపాల్డువిలీ విమానాశ్రయములో సమితిదళంలోని కెనడా సైనికులపై చెయ్యి చేసుకున్న "దురదృష్టకర సంఘటన"పై లాంఛనప్రాయంగా క్షమాపణ చెప్పారు.

ఆయన సెక్రటరీ జనరల్ కాంగో ప్రతినిధి డా॥ రాల్ఫ్‌బంచ్‌కు వ్రాసిన లేఖ పాఠం నేడు ఇక్కడ విడుదల చేయబడింది

ఈ సంఘటనను సెక్రటరీ జనరల్ దాగ్ హామర్‌షెల్డు గోరంతలు కొండంతలు చేశారని నిన్న కాంగో ప్రధానులుముంబా అన్నారు.

కల్నల్ మోబుతు తన క్షమాపణలో విమానాశ్రయంలో ఉన్న తమ దళానికి సకాలంలో సరైన ఉత్తర్వులు యివ్వనందుకు విచారాన్ని వ్యక్తపరచి ఆ సంఘటనకు బాధ్యులయిన వారిపై తగుచర్య గైకొనబడుతుందన్నారు

రాల్ఫ్‌బంచ్ స్థానే రాజేశ్వర దయాల్

కాంగోలో తన ప్రతినిధిగా హామర్‌షెల్డుచే నియామకం

సమితి సెక్రటరీ జనరల్ దాగ్ హామర్‌షెల్డుకాంగోలోనితనప్రత్యేక ప్రతినిధిగా డా॥ రాల్ఫ్‌బంచ్ స్థానే ప్రస్తుతం కరాచీలోని భారత హైకమీషనర్‌గాఉన్న శ్రీ రాజేశ్వరదయాల్‌ను నియమించినట్లు ప్రకటించారు.

ఆఫ్రికా సమైక్యత అవసరం

ఆఫ్రికా విచ్ఛిన్నంకాకుండాకాపాడాలంటే కాంగో విషయమై సమితి గైకొనేచర్యల్ని ఆఫ్రికాసంఘటితమై సమర్థించాలని దాగ్ హామర్‌షెల్డు కోరారు. ఆయన ఘానా ప్రధాన ప్రతినిధి ఆలెక్స్ క్వేషన్‌తో సంప్రతించారు.

బాల విజ్ఞానం:

పెన్సిళ్ల కథ

(డి. మెక్‌రో)

మొట్టమొదట పెనసళ్ళు ఎల్లా తయారైనవో మీకు తెలుసా? ఇది నాలుగు వందల సంవత్సరాల నాటి కథ. ఇంగ్లండ్‌లోని కంబర్లాండ్ కొండలలో జరిగిన సంగతి. 1560లో ఓ రాత్రి పెద్ద గాలివాన వచ్చింది. మరునాడు గొర్రెల కాపరులు తమ మందలతో కొండల ప్రాంతానికి వెళ్ళారు. చాలా చెట్లు కూలినవి. వేళ్ళు పైకి లేచివచ్చినవి. వాటితోపాటు నల్లటి పదార్థమేదో కనిపించినది.

జొగ్గు అనుకున్నారు గొర్రెలకాపరులుమొదట. నిప్పుచేర్దామని యత్నించారు, ఆ నల్లటి పదార్థం కాలలేదు. ఆ ప్రయత్నంలో వారి చేతులనిండా నల్లటి మచ్చలుపడినవి. ఆ తరువాత తమ గొర్రెలలో యేది ఎవరి గొర్రె అయినదీ తెలుసుకొనేందుకు ఉపయోగపడే గుర్తులు పెట్టారు ఆ నల్లటి పదార్థంతో. కొంతకాలం గొర్రెల కాపర్లే తమకు కావలసినంత ఆ నల్లటి పదార్థాన్ని తవ్వుకొంటూండడం జరిగినది. మరెవరికీ దాని సంగతి పట్టలేదు.

మరికొంతకాలానికి యీ సంగతి ప్రఖ్యాతానికి తెలియవచ్చినది, (కొంత) ఆ నల్లటి పదార్థాన్ని లండనుకు తెప్పించారు. అది "గ్రాఫైట్" అని తేలినది. తుపాకి గుండ్లు తయారు చేయడానికి గ్రాఫైట్ పనికి వస్తుంది కనుక కంబర్లాండ్‌లోని గ్రాఫైట్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది.

మొదటి ఎలిజబెత్ రాణి రోజుల్లో కంబర్లాండ్ గ్రాఫైట్‌కీర్తి దేశదేశాలకూ వ్యాపించినది. బొమ్మలు వేయడానికి చిత్రకారులు ఉపయోగించే వారు; గొర్రెతోలుతో చుట్టిన గ్రాఫైట్‌ను పెనసళ్ళుగా వాడేవారు.

సన్నటి గ్రాఫైట్‌ను కొయ్య ముక్కల మధ్యపెట్టి అతికించవచ్చునని కనిపెట్టారు. ఆ విధంగా యీనాడు మనం వాడుతున్న పెనసళ్ళు మొదట తయారైనవి. గ్రాఫైట్ మొదట కనిపించిన ప్రాంతానికి చేరువలోని కెస్విక్‌లో (చేతితో) పెన్సిళ్ళు మొదట తయారైనవి. ఆ రోజులలో అదికుటీర పరిశ్రమ. సాయంకాలం పూట ఇండ్లలోని వారందరూ తయారు చేసేవారు. కంబర్లాండ్‌లో అఖరుసారి గ్రాఫైట్‌ను తవ్వి 60 సంవత్సరాలైనది. ఇప్పుడు శ్రీలంక, మెక్సికో, కొరియా తదితర ప్రాంతాల నుంచి దిగుమతి అవుతోంది. కంబర్లాండ్‌లో ఇప్పుడు కూడా పెనసళ్ళు తయారవుతున్నవి. నల్లపెనసళ్ళే కాదు 72 రంగుల పెనసళ్ళు తయారవుతున్నవి.

చాలా దేశాలలో చాలా సంవత్సరాలుగా తయారవుతున్నయ్ పెనసళ్ళు. మొదట కెస్విక్‌లో తయారైనవి. ఈ పరిశ్రమ అభివృద్ధికి కంబర్లాండ్ ప్రజలు ఇప్పుడుకూడా దోహదపడుతున్నారు.

కొన్ని రంగు పెనసళ్ళలోని "సీసం" విషతుల్యమైనది - కనుక అవి ప్రమాదకరమైనవి.

సంక్షిప్తవార్తలు

బీహార్ వరదల ఉధృతం

పాట్నా, ఆగస్టు 21: దినదినం పెరుగుతున్న గంగానది నీటిమట్టం నేడు ప్రమాదాన్ని సూచించే గుర్తుకు రెండడుగులు పెరిగింది. రైలు కట్టలకు గండ్లుపడినవి. మహాంగీర్ వద్ద నది నీటిమట్టం గత సంవత్సరంకంటె చాల ఎక్కువగా ఉంది

కలతలలో 40 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 21: విద్యార్థులు కొందరు వ్యక్తికా విక్రేతలమధ్య జరిగిన సంఘర్షణలో ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, 12 గురు పోలీసులతో సహా 40 మందికి గాయాలు తగిలినవి. ఈ సందర్భంలో కొందరు విద్యార్థులతోసహా 8 మందిని అరెస్టు చేశారు.

టిబెట్ సమస్యపై జనరల్ అసెంబ్లీలో చర్చ జరగాలి

న్యూయార్క్, ఆగస్టు 21: టిబెట్ ప్రజల మానవ హక్కులకు భంగం కలుగుతున్నందున వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశ సందర్భంగా అందులో చర్చ జరపాలని మలయా, థాయిలండ్ కోరుతున్నవి.

ముందు ఆలోచనతోనే అస్సాం సంఘటన జరిగిందని రాయ్

కలకత్తా, ఆగస్టు 21: ముందుఆలోచన, ఎత్తుగడతో మొత్తం అస్సాంలోని వివిధ ప్రాంతాలలోనున్న బెంగాలీలను బయటకు నెట్టివేయాలనే కార్యక్రమం ప్రకారమే యిటీవలి అస్సాం సంఘటనలు జరిగినవనిపశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇదేదో ఆకస్మికంగా జరిగిన కొట్లాట సంఘర్షణ కాదన్నారు.

భారత తటస్థ విధానం

బొంబాయి, ఆగస్టు 21: భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న యిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ భారత విదేశాంగ విధానాన్ని పంచదేశాలు ఎక్కువగా అభిమానిస్తున్నవన్నారు. విదేశాలపైకూడ మన విదేశాంగ విధానం ప్రభావం పడుతున్నదన్నారు.

అస్సాంకు శాంతి సైనికులు

ఇందోర్, ఆగస్టు 21: భాషా విషయకమైన కలతలలో చిక్కుకొనిన అస్సాంకు శాంతి సైనికుల్ని పంపాలని అఖిల భారత సర్వసేవా సంఘ కార్యవర్గం నిర్ణయించినది. ఈ సైనికుల్ని వివిధ రాష్ట్రాలనుండి సేకరిస్తారు. ఈ సమావేశానికి జయప్రకాశ్ నారాయణకూడ హాజరైనారు. అస్సాంలోని యిటీవలి సంఘటనలకు ఆందోళన వ్యక్తం చేయబడింది.

సోషలిస్టుల కొత్త ఉద్యమం

వారణాసి, ఆగస్టు 21: తన పార్టీ నడుపుతున్న సత్యాగ్రహోద్యమాల ప్రస్తుత పద్ధతి మార్చబడుతుందని డా॥ రామమనోహర్ లోహియా నిన్న యిక్కడన్నాడు. ఇకముందు ఒకో వాలంటీరు లేక యిద్దరేసి వాలంటీర్లు తిండిగింజలమ్మే పావులకువెళ్ళి సరసధరలకు అమ్మవలసిందిగా విజ్ఞప్తిచేస్తారనీ, పావుల యజమానులు అందుకు అంగీకరించకుంటే వాలంటీర్లు ఆపావులలోని నిల్వల్ని స్వాధీనపర్చుకొని సరసధరలకుఅమ్మే ప్రయత్నం చేస్తారనీ ఆయనన్నాడు. పార్టీ శక్తిఅంతా ఉడిగిపోయే వరకూ యీ ఉద్యమం కొనసాగుతుందట.

పవర్సుపై కరుణచూపాలని బ్రెజ్నేవ్‌కు పవర్సుభార్య వినతి

మాస్కో, ఆగస్టు 21: సోవియట్‌చే పదిపండ్లు శిక్ష విధించబడిన పవర్స్ భార్య బార్బరా పవర్స్ తన భర్తపట్ల కరుణచూపాలని సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నేవ్‌కు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించుకొన్నది. ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ తనభర్త బాగానే ఉన్నాడనీ, కాబోతే బరువును కోల్పోయాడనీ అన్నది.

లావోస్‌లో రక్తపాతం?

వియంటేన్, ఆగస్టు 21: నూతన లావోస్ ప్రభుత్వ నాయకుడు ప్రిన్స్ సోవన్నపు మావిలేఖరులతో మాట్లాడుతూ జనరల్ పోమీనో సవాన్ నాయకత్వంలో గల దళాలు వియంటేన్‌కు తరలివస్తున్నవని, అవి రాజధాని చేరినవెంటే రక్తపాతం తప్పదనీ హెచ్చరించారు. ఆయన తొలగించబడిన ప్రభుత్వంలో రక్షణమంత్రిగా ఉండినారు.

ధరలుపెంచే వ్యాపారులకు మెహతాబ్ హెచ్చరిక

భువనేశ్వర్, ఆగస్టు 21: ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్ ఒకప్రకటనలో నిత్యావసరవస్తువులధరల్ని విపరీతంగా పెంచే వ్యాపారులపట్ల కఠినచర్యలు గయికొనగలమని హెచ్చరించారు.

లేఖినాపత్రిక

తెలంగాణ జిల్లాలలో గ్రంథాలయ సంఘముల స్థాపన

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం వారు ఈ మధ్య తెలంగాణ జిల్లాలలో గ్రంథాలయోద్యమము పేరుతో పర్యటించి జిల్లా గ్రంథాలయ సంఘాలను స్థాపించుచున్నారు. ఈ కార్యక్రమ భవిష్యత్తు స్వరూపము గ్రంథాలయోద్యమ నిర్వహణకేనా అని నిజాయతీగల గ్రంథాలయోద్యమ సేవకులు విచారించుచున్నారు. తెలంగాణములో గ్రంథాలయోద్యమము కొత్తదికాదు. ముప్పై సంవత్సరముల నుండి తెలంగాణవాసులు ఈ ఉద్యమముపట్ల తమ ఆసక్తిని కనబరచుచున్నారు. తెలంగాణములో రాజకీయ చైతన్యమునకు మూలము గ్రంథాలయోద్యమమే. కాబట్టి తెలంగాణములోని ప్రతి జిల్లాలో గ్రంథాలయోద్యమ జిజ్ఞాసువులు నిజాయతీగల సేవకులు ఉన్నారు. నేటి ముఖతత్వపు రాజకీయాల వాతావరణములో వారు అజ్ఞాతములోనున్నారు. ఈ పరిస్థితి గమనించకుండా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము వారు అజ్ఞాతములోనున్న గ్రంథాలయ సేవకులను సంప్రదించి జిల్లా గ్రంథాలయ సంఘాలను స్థాపించినట్లు కనబడదు. సంవత్సరముల తరబడి గ్రంథాలయములకై జీవితముల అర్పించిన సేవకులను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘం వారు గుర్తించకపోవడము చాలా తప్పయిందనీ, నిర్మాత చిత్ర నిర్మాణానికి సంబంధించిన తరువాతి చర్యలను తీసుకుంటున్నారనీ కేంద్ర సమాచార రేడియో శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ లోక్ సభలో శ్రీ డి. సి. శర్మ, శ్రీమతి మినిమాల అడిగినప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానంచెప్పారు

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా చలనచిత్రోత్సవం

ఆగస్టు 15న జరుగనున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా "ఒల్డ్ బ్యాబర్" సినిమా హాలులో (ఇది కజక్ స్తాన్ రాజధానిలో పెద్ద సినిమా హాల్సులో ఒకటి) "దీపం వెలగాలి" అనే చిత్రంతో భారతీయ చలన చిత్రోత్సవం ప్రారంభమయింది. ఈ చలన చిత్రోత్సవంలో ఆల్మా అటా సినిమా ప్రేక్షకులు "బిరాజ్‌బహూ" "మున్నా" "వారసుడు" "ఫెర్రీ" "మాతృప్రేమ" మొదలగు భారతీయ చిత్రాలను చూస్తారు.

ఇతర కజక్ నగరాలలోకూడా యిటువంటి చలన చిత్రోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. (టాస్).

శాంతినికేతనం: కొత్త డాక్యుమెంటరీ

శాంతినికేతనం అనేపేరుతో ఫిల్ము డివిజనువారు తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రం ఆగస్టు 12వ తేదీన విడుదల అయింది. భారత దేశపు సాంస్కృతికవారసత్వానికిగురుదేవుడు రవీంద్రనాథ టాగూర్ ద్వారా సంక్రమించిన వెన్నెముక యీ శాంతినికేతనం. శాంతినికేతనానికి సంబంధించినదృశ్యాలను యిందులో చూడవచ్చును. ఈ చిత్రంలో ప్రేక్షకులు వరుసగా అనేక తరగతుల నిర్వహణను, భాషాధ్యయనము, స్థాపత్యం, చిత్రలేఖనం, డిజైనింగు, అల్లికపని, తోలుపని, సంగీత నృత్యాది కళలు నేర్పే తరగతులను చూడవచ్చును. చిత్రం ఆఖరున విశ్వకవి తాను విరచించిన జనగణమన అధినాయకజయహే అనే గీతాన్ని స్వయంగా పాడడం వినవచ్చును.

ఇటీవలి రెండు భారతీయ వార్తా దర్శనులు

ఈవారాంతంలో విడుదలైన భారతీయ వార్తాచిత్రిణిలో, భారతీయ ఎవరెస్టు పర్వతారోహణ బృందం వారు తీసిన ఫోటోలతో యిటీవల ఢిల్లీలో ఏర్పాటుచేసిన ప్రదర్శనము దృశ్యాలను చూడవచ్చును. శ్రీనగరుకు ఉపరాష్ట్రపతి ఆగమనం వాగ్దాన సాగర్ ప్రాజెక్టువద్ద జరుగుతున్న కార్యకలాపాలు, సైనికులచే బొంబాయి-పూనా రోడ్డు పునరుద్ధరణ యిత్యాది అంశాలనుకూడా ఇందులో చూడవచ్చును. సమితిలో చర్చకు వచ్చిన కాంగో సమస్యను ఒక ఇతివృత్తంగా తీసుకొని విదేశీ వార్తా విభాగంలో దానిని చిత్రించారు.

భారత వార్తాచిత్రంలో దృశ్యాలు

న్యూఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో నాగా ప్రతినిధులు జరిపిన చర్చలతాలూకు దృశ్యాలు ఇంతకు మునుపు విడుదల అయిన ఫిల్ముశాఖ వార్తాచిత్రంలోవున్నాయి. లడఖ్‌లో యీమధ్య ప్రధానమంత్రిజరిపిన పర్యటన పశ్చిమ బెంగాలులో రూప్‌నారాయణపూరులో బోయార్సం కేబుల్ యంత్రాగారానికి ప్రారంభోత్సవం రాజస్థాన్‌లో రాగిగనుల అన్వేషణ, బొంబాయిలో ఫిజికల్ మెడిసిన్ సంస్థ నిర్వహణ వీటితాలూకు దృశ్యాలు కూడా యిందులో వున్నాయి. పికాగో పారిశ్రామిక ప్రదర్శనంలో భారతదేశంపాల్గొనడం యునైటెడు స్టేట్సు అధ్యక్షత పదవి ఎన్నికలకు డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా జాన్ కెన్నెడీ నియామకం యీ దృశ్యాలు కూడా యీ వార్తా చిత్రంలో వున్నాయి.

ఆసేతు హిమాచలం

ఆగస్టు 19న విడుదలైన ఫిల్ము డివిజనువారి "ఆసేతు హిమాచలం" అనే కొత్త డాక్యుమెంటరీలో 160 వత్సరాలకిందట సర్వే ఆఫ్ ఇండియా ఎలా ప్రారంభమయిందీ, భూగోళపటాలను కాగితంమీద ఎలా వ్రాసేదీ చూపించారు. భూనర్వే, వైమానిక సర్వే పద్ధతులు, జాతికీ, సాంకేతికులకు, సామాన్యప్రజలకు పటాలవల్ల ఒనగూడే ప్రయోజనాలూ ఇందులో వివరించబడ్డాయి.

చిత్రసీమ

చైనా ఫిలిమ్ పరిశ్రమ

చైనా దేశంలో చలన చిత్రాలు మొట్టమొదటి పర్యాయం 1899 లో ప్రదర్శించబడ్డాయి. కాని విముక్తి గావింపబడిన 1949వసంవత్సరంనాటికి దేశం మొత్తంమీద 600 సినిమాహాళ్లు మాత్రమే ఉన్నవి.

నవచైనా ఫిలిమ్ పరిశ్రమ గత దశాబ్దంలో ముఖ్యంగా 1958లో పెద్ద ముందడుగు ప్రారంభమయిన తర్వాత బ్రహ్మాండంగా అభివృద్ధిని పొందింది. అందంగావుండి, సువాసనలను వెదజల్లే రకరకాల పువ్వులలాగ చలన చిత్రాలు నేడు అభివృద్ధిని పొందుతున్నాయి.

1957-1959కి సంబంధించినసంఖ్యా వివరాలే యీ విషయాన్ని స్పష్టం చేస్తాయి.

చైనాలోని ఫిలింస్టుడియోలసంఖ్య 10నుండి 33కి పెరిగింది.

చలన చిత్ర ప్రదర్శన యూనిట్ల సంఖ్య 9,265 నుండి 14,500 కి పెరిగింది

సినిమాలను చూచేవారిసంఖ్య 1,750 మిలియనులనుండి 4,050 మిలియనులకు హెచ్చింది ఒక విధంగా చెప్పాలంటే పెద్ద ముందడుగు ఉద్యమపు రెండుసంవత్సరాలలో అంతకు పూర్వపు 8 సంవత్సరాలలో కంటే యెక్కువమంది ప్రజలు చలన చిత్రాలను చూచారు. ఇప్పుడు సినిమాలను చూస్తున్నవారిలో నూటికి 80 మంది కార్మిక, కర్షకులు.

సంచారక సినిమా ప్రదర్శన దళాలకుచెందిన 50,000 మంది దేశం మూలమూలలకు వెళ్ళి కార్మికులకూ, కర్షకులకూ, సైనికులకూ సినిమాలను చూపుతున్నా. ప్రజా కమ్యూనులు స్థాపింపబడడంతో చైనా లైతులకు సినిమాలను చూడటానికి మరింత యెక్కువ అవకాశాలు కలుగుతున్నాయి.

చలనచిత్ర నిర్మాణ సాంకేతిక పద్ధతులలోకూడా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధింపబడింది. చలనచిత్రనిర్మాణానికి కావలసిన వస్తువులు దాదాపు అన్నీ యిప్పుడు చైనాలోనే ఉత్పత్తి అవుతున్నాయి. కొన్ని పెద్దనగరాలలో వైడ్ స్క్రీన్ సినిమాహాళ్లు వెలకొల్పబడ్డాయి. అంతేగాక మేముస్యయంగా పెనోరమిక్, స్టైరోస్కోపిక్ చలన చిత్రాలను నిర్మించుకొనటంలో విజయాన్ని సాధించాము.

1949-1957లో చైనా దేశంలోని స్టుడియోలు 171 కథా చలన చిత్రాలను ఉత్పత్తిచేశాయి. కాని పెద్ద ముందడుగు ఉద్యమపు గత రెండు సంవత్సరాలలోనే 180 చిత్రాలు ఉత్పత్తి చేయబడ్డాయి. అవి ఉన్నతమైన సైద్ధాంతిక కళాత్మక సాంకేతిక స్థాయినికలిగి ఉన్నాయి.

స్వీయ పారిశుద్ధ్యం

ఎవరిమటుకు వారుశ్రమంగానూ, ఆరోగ్యం గానూ వుండటానికి వీలుగా ఆచరించదగు సూచనలతో స్వీయ పారిశుద్ధ్యం అన్న శీర్షికక్రింద ఫిల్ము విభాగ ఒక డాక్యుమెంటరీ చిత్రం తీసింది. అది యీమధ్య దేశవ్యాప్తముగా విడుదలయింది.

టాగూర్ జీవితం: చలన చిత్ర నిర్మాణం

రవీంద్రనాథటాగూర్ జీవితాన్ని గురించి చలనచిత్రంతీయడానికి రచన శోచనీయము. తమకు అనుకూలైన వారిని మాత్రము సమీకరించి జిల్లా గ్రంథాలయ సంఘాలను బాధ్యతగల ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘమువారుస్థాపించుచున్నారు. ఉదాహరణకు వారము రోజుల క్రిందట మహబూబునగరం జిల్లా గ్రంథాలయ సంఘము పైథోరణిలో జడ్‌చర్లలో స్థాపింపబడినది. ఈ జిల్లాలో గ్రంథాలయోద్యమమును సంవత్సరముల తరబడి నిర్వహించిన సేవకులకు తెలుపకుండా ఈ జిల్లా గ్రంథాలయ సంఘం స్థాపింపబడినది. గత కొన్ని సంవత్సరముల నుండి నేను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘమువారితో ఉత్తర ప్రత్యుత్తరముల నడిపి నా గ్రంథాలయోద్యమ ప్రణాళికను వారికి అందజేసియుంటిని. గ్రంథాలయ సర్వస్వముతో నా ప్రణాళిక ప్రచురించబడినది. ప్రణాళిక నిర్వహణకై తగిన శ్రద్ధవహించగలమని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము నుండి జాబు వచ్చినది. ఇదంతా జరిగి రెండు సంవత్సరములైనది. కాని ఈనాడు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘమువారు నాతో ఎలాటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపకుండా జడ్‌చర్లలో జిల్లాగ్రంథాలయ సంఘమును స్థాపించినారు. కావున తెలంగాణములోని ఆయా జిల్లాలలోగల నిజాయతీగల గ్రంథాలయ సేవకులు జిల్లా గ్రంథాలయ సంఘాల పుట్టుపూర్వోత్తరాలను పత్రికా ముఖమున తెల్పుట మంచిదని మనవి చేయుచున్నాను.

ఇట్లు
పల్లెర్ల జానకి రామశర్మ,
మహబూబునగర్.

గొప్ప వేలం అమ్మకము

నిజాం ప్రయివేట్ స్టేట్ మేనేజింగ్ కమిటి ఉత్తరువు ప్రకారము హైదరాబాద్ మునిసిపల్ హద్దులలోని ఈదీబజార్ లోగల సారవంతము, ఫలసాయము నిచ్చుచున్న బాగ్ మామా దిలారమ్ అను 76 ఎకరముల భూమి అందుగల మూడు పక్కా వాడకపు మాతులు, నల్లాలు అమర్చబడిన రెండు నివాసయోగ్యమైన గొప్ప భవనములుగల దానిని 28 ఆగస్టు 1960 తేదీ ఆదివారము ఉదయం గం॥ 11-00 లకు వేలంలో ఎక్కువ పాటదారుకు అమ్మబడును.

పూర్తి వివరములకు సంప్రదించండి.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్,
దివాన్ దేవిడి, ఫోన్: 5111.

ప్రకటన

ఇందుమూలమున సమస్తజనులకు తెలియజేయునదేమనగా, శ్రీ మహమ్మద్ హుస్సేన్‌గారి భార్య శ్రీమతి రహిమున్నీసాబేగంకు అంబర్‌పేట కార్ఖానా జిందా తిలిస్మాత్‌కు వెనుక డైరియనేజ్‌రోడ్డులోగల ఇల్లు నెం, ఎ-8-327, 330 మరియు 331; నిరు. 3,800/- లకు అమ్మబడియానారు. 800/- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్, పేరుమీద చెక్కుద్వారా సరిపోతే నది కావున పైయింటికి ఎవరికయిన ఏవిధమైన హక్కులు, అభ్యంతరములు వుండేయెడల అట్టివారు లిఖితపూర్వకమైన పత్రములతో నన్ను కలిసి వ్యవహారమును వారము రోజులలోపు పరిష్కరించుకోగలరు. గడువు పూర్తయినతరువాత పూర్తిపైకము చెల్లించి చట్టరీత్యా రిజిస్టరు చేయించుకోబడును. తదుపరి ఎట్టి అభ్యంతరములు చెల్లనేరవు.

ఇట్లు
మహమ్మద్, మిన్హాజుద్దీన్ ఫరూఖి,
మేనేజింగ్ భాగస్వామి,
కార్ఖానా జిందాతిలిస్మాత్,
నివాసము, కాచిగూడ,
జిందాతిలిస్మాత్ మంజిల్, హ